వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 07, జనవరి 2026 | 16 పేజీలు






# రైతు భరోసా.. దక్కేనా?

- రైతు భరోసా పథకంపై ఇంకా స్పందించని ప్రభుత్వం
- యాసంగీలో పంటలు వేసుకున్న భూములకు రైతు భరోసా అంటు ప్రచారం
- డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే ఆధారంగా రైతు భరోసా కట్...?
- రాష్ట్ర ఖజానాపై భారం తగ్గించుకోవడం కోసం ప్రభుత్వ ఎత్తులు



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ ముందు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను పరేషన్ చేస్తుంది. రైతు భరోసా(రైతు బంధు) పథకం ప్రారంభం అయిన నాటి నుంచి ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులకు కత్తెర పడే అవకాశం కనిపిస్తోంది. డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే ఆధారంగా యాసంగిలో రైతు లకు అందించే పెట్టుబడి సాయంలో కోతపడనుందనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ప్రభు త్వం యాసంగి పెట్టుబడిసాయంపై ప్రకటన చేయకపోవడం కుడా ఈ ప్రచారాలను బలపరు స్తున్నాయి. గత రెండేళ్ల నుంచి చేస్తున్న డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే (డిసిఎస్) ఆధారంగా యాసంగిలో పంటలు వేసుకొని రైతులకు పెట్టుబడి సాయం నిలిపివేస్తున్నట్లు సమాచారం. అదే నిజం అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చాలా మంది రైతులకు పెట్టుబడి సాయం నిలిచిపోయే అవకాశం ఉంది.

2 లో..



# కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్

- అడ్డిమారి గుడ్డిసూటిలా సీఎం అయిన రేవంత్‌రెడ్డి
- మూడేళ్లు టైంపాస్ చేసి పో..!!
- పాలన చేతగాక బీఆర్ఎస్ పార్టీపై నిందలా
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యనని సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపై... తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిన కాంగ్రెస్ పార్టీ

2 లో..






2 లో..

# ప్రేమ పేరుతో పది ఏళ్ల బంధనం.. పెళ్లి మాటకొచ్చేసరికి పరారీ!

- మైనర్ వయసు నుంచే లోబర్చుకున్నాడా?.. వివాహితుడిపై తీవ్రమైన ఆరోపణలు
- గర్భాలు-అబార్షన్లు.. భయాలు-బ్లాక్‌మెయిల్‌లు.. నలిగిన యువతీ జీవితం
- పెళ్లి సంబంధాలు వస్తే ఫోటోల బెదిరింపులా?.. ప్రేమ కాదు, వంచనే!
- న్యాయానికి బదులు పంచాయితీ?.. 'శీలానికి వెల' కట్టిన పెద్దమనుషులా?
- ఇంటికి తాళం వేసి పరారీ అయిన వ్యక్తి.. గ్రామంలో ఉత్కంఠ
- 'చావైనా అతనితోనే'.. ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమైన యువతీ
- బయ్యారం ఘటన: చట్టం-సమాజం మధ్య నలిగిపోతున్న మహిళ

బయ్యారం జనవరి 6 – ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఓ మారుమూల గ్రామంలో చోటు చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ యువతిని మైనర్ వయసు నుంచే ప్రేమ పేరుతో లోబర్చుకుని,

## రైతు భరోసా దక్కేనా....?

(మొదటి పేజీ తరువాయి..)

**డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే ఆధారంగా**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు బంధు పథకంలో అనర్హులకు పెట్టుబడి సాయం అందుతుందని ప్రతిపక్షంలో ఉన్నన్ని రోజులు విమర్శలు చేస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత పథకం రూపురేఖలు మార్పుతు వస్తుంది. అందులో భాగంగానే మొదటి పథకం పేరును రైతు బంధు నుంచి రైతు భరోసా చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్... అనంతరం ప్రత్యేక సర్వే చేసి సాగుయోగ్యం కానీ భూములకు పెట్టుబడి సాయం నిలిపివేసింది. ఇప్పుడు మళ్లీ ఒక పంట వేసి రెండో సారి పంట వేయని రైతులకు ఒకే సారి మాత్రమే పెట్టుబడిసాయం అందించాలని యోచిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే ఆధారంగా పంటలు సాగు చేసే భూములకే పెట్టుబడి సాయం ఆయా రైతుల ఖాతాల్లో వేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండేళ్ల నుంచి చేస్తున్న డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే ఆధారంగా యాసంగిలో పంటలు సాగు అవుతున్న భూముల వివరాలను ఇప్పటికే సేకరించిన ప్రభుత్వం ఈ యాసంగి సీజన్ నుంచే పంటలు సాగు కానీ భూములకు రైతుభరోసా నిధులను కట్ చేయనున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు యాసంగి పంటలకు అందించే పెట్టుబడి సాయంపై ప్రకటన చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా రాష్ట్ర ఖజానా భారం తగ్గించుకోవచ్చు అనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు విపక్షలు విమర్శిస్తున్నాయి.

**నష్టపోనున్న రైతన్నలు**

రాష్ట్ర ప్రభుత్వం యాసంగిలో పంట వేసుకునే భూములకే రైతు భరోసా నిధులు జమా చేస్తుందనే ప్రచారాల నడుమ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతులు దిగులు చెందుతున్నారు. 2025.26 ఖరీఫ్ సీజన్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,15,961 మంది రైతులకు సంబంధించిన 2.32లక్షల ఎకరాలకు రూ.139.54 కోట్లను పెట్టుబడిసాయంగా అందించింది. యాసంగి సీజన్‌లో రైతుభరోసా నిధుల్లో కోత విధిస్తే ఖరీఫ్ సీజన్‌లో లబ్దిపొందిన రైతుల్లో చాలా మంది రైతులు పెట్టుబడి సాయం కోల్పోనున్నారు. డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వేలో రెండేళ్ల నుంచి సేకరించిన డేటా ఆధారంగా గతంలో యాసంగిలో పంటలు సాగుచేసిన రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం అందిస్తే ఈ యాసంగిలో చాలా మంది రైతులు నష్టపోయే అవకాశం ఉంది. అకాల వర్షాల కారణంగా ఈఏడాది పత్తి పంట దెబ్బతినడంతో చాలా మంది రైతులు మక్కలను సాగుచేస్తున్నారు. మరోవైపు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు యాసంగిలో 1,26,805 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేస్తున్నట్లు ప్రభుత్వంకు అందించిన నివేదిక కుడా రైతులను కలవరపెడుతుంది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే ప్రభుత్వంకు నివేదిక పంపించారని రైతులు దిగులు పడుతున్నారు. అధికారులు ప్రభుత్వంకు అందించిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం యాసంగిలో రైతు భరోసా నిధులు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు.

**ఎన్నికల ముందట ప్రభుత్వం సాహసం చేసేనా...?**

రైతు భరోసా నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం కోత విధిస్తుందనే ప్రచారం విస్తృతంగా నడుస్తున్న తరుణంలో ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందనే ఆత్రుతతో రైతన్నలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే సర్పంచి ఎన్నికల్లో దెబ్బలు తిన్న ప్రభుత్వం రైతు భరోసా నిధుల కట్ చేసే సాహసం చేసేనా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరోవైపు జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ముందున్న తరుణంలో ప్రభుత్వం అధికారుల నివేదికను పక్కన పెట్టే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులను రైతు భరోసా యాసంగి పంటలకు అందించే పెట్టుబడి సాయంలో కోత విధిస్తే రాజకీయంగా ఇబ్బందులు తప్పవనే వాదనల నడుమ ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనే ఉత్కంఠ రైతుల్లో నెలకొంది. మరి ప్రభుత్వం తన నిర్ణయంను పున: సమీక్షించుకొని ముందుకుపోతుందో లేక డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే రెండేళ్ల నివేదిక ఆధారంగా రైతు భరోసా నిధులు బంద్ చేస్తుందో చూడాలి

**రైతులను ఇబ్బందుల పెట్టడమే రేవంత్‌రెడ్డి లక్ష్యం**

**గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాలపల్లి**



రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బం దులు పెట్టేం దుకే రైతు భరోసా నిధుల్లో కోత విధిస్తోంది. కేసీఆర్ రైతుల కోసం తెచ్చిన రైతుబంధు పథకంను నీరు గార్చడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. ఏడాది వర్షాల వల్ల పంటలు పండక రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు యాసంగి పంటకు రైతు భరోసా ఇవ్వడంలేదనే ప్రచారం చేయడంలో అంతర్యాం ఏంటి. రైతుభరోసా నిధుల్లో కోత విధిస్తే రేవంత్‌రెడ్డికి రైతుల గోస తగులుతుంది. ప్రభుత్వం వెంటనే యాసంగి సీజన్ రైతు భరోసా నిధులను వెంటను విడుదల చేయాలి.

## ప్రేమ పేరుతో పది ఏళ్ల బంధనం.. పెళ్లి మాటకొచ్చేసరికి పరారీ!

(మొదటి పేజీ తరువాయి..)

మేజర్ అయిన తర్వాత కూడా శారీరక సంబంధాలు కొనసాగిస్తూ, పెళ్లి చేస్తానని నమ్మించి చివరకు ముఖం చాటేసిన ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.సంబంధిత వ్యక్తికి సుమారు 40 ఏళ్ల ఉండగా, అతడికి కుటుంబం ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. బాధిత యువతి ప్రస్తుతం 24 ఏళ్ల వయస్సు కలిగి ఉండగా, గతంలో అతడి ఇంట్లో పనులు చేసేదని సమాచారం. ఈ క్రమంలోనే ప్రేమ పేరుతో దగ్గరై, అనేక సంవత్సరాల పాటు శారీరకంగా లోబర్చుకున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ మధ్య యువతికి వివాహం చేసేందుకు ఆమె తల్లిదండ్రులు ప్రయత్నాలు ప్రారంభించగా, ఈ విషయం తెలిసిన వ్యక్తి ఫోటోలు బయటపెడతానంటూ బెదిరించి, పెళ్లి సంబంధాలు చెడగొ డతానని భయపెట్టినట్లు సమాచారం. అనంతరం గత నెల చివర్లో ఆ వ్యక్తి ఇంటికి తాళం వేసి గ్రామం విడిచిపెట్టినట్లు తెలుస్తోంది.యువతి కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఫోన్ ట్రేసింగ్ ద్వారా యువతిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. అయితే, ఘటనపై పూర్తి స్థాయి కేసు నమోదు కాలేదని సమాచారం.ఈ ఘటన గ్రామంలో వైరల్ కావడంతో, కొందరు పెద్దమనుషులు మధ్యవర్తిత్వం పేరుతో పంచాయితీ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. న్యాయపరమైన చర్యలకు బదులు రాజీ మార్గాలు అనుసరించడంపై గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా, బాధిత యువతీ మాత్రం"చావైనా బతుకైనా అతనితోనే పెళ్లి కావాలి" అంటూ, అతడి ఇంటి ముందు ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఘటన చట్టం–సమాజం మధ్య మహిళలు ఎలా నలిగిపోతున్నారన్న ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇట్టి ఘటనపై స్థానిక ఎస్సై తిరుపతిని ప్రభాతవార్త వివరణ కోరగా గత డిసెంబర్ నెల 28న యువతి తల్లిదండ్రులు మా బిడ్డ కనపడటం లేదని మిస్సింగ్ కేసు పెట్టడం తో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మహిళను ట్రేస్‌చేసిపట్టుకొని తల్లిదండ్రులకు అప్పజెప్పినట్లు తెలియజేశారు.

## ఔదార్యం చాటుకున్న ప్రొఫెసర్ సుజాత

**అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.30వేల విరాళం**

**మహాముత్తారం, జనవరి 6, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం యామన్‌పల్లి గ్రామంలో గల అంగన్వాడి సెంటర్‌కు శాతవాహన యూనివర్సిటీ ప్రిన్సిపల్, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహా కమిటీ సభ్యులు ప్రొఫెసర్ సూరపల్లి సుజాత సుమారు 30 వేల విలువచేసే సహాయం చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణము పూర్తికాక అంగన్వాడి పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎంపీపీఎస్ యామన్‌పల్లి పాఠశాల ఆవరణలోనే ఉండడంతో రెండు అంగన్వాడీల సెంటర్ల పిల్లలు పాఠశాలలో గల ఒక గదిని, వరండాను వాడుకుంటున్నారన్నారు. ఈ క్రమంలో పాఠశాలలో పిల్లల సంఖ్య పెరగడంతో పాఠశాల పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏ.తిరుపతి స్పందించి ఈ పరిస్థితిని ప్రొఫెసర్ సుజాతకి వివరించి అంగన్వాడి బిల్డింగ్ పరిస్థితి వివరించడంతో ఆమె వెంటనే స్పందించి ఆ బిల్డింగ్‌లో ఒక రూముకు ఐదు కిటికీలు, రెండు తలుపులు, ఒక రూమ్, వరండాను ఫ్లోరింగ్ చేయించుటకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తిరుపతిని, ప్రొఫెసర్ సుజాతని అభినందించారు.

## కాంగ్రెస్‌పార్టీ మెడలువంచి తెలంగాణ తెచ్చిన మొగోడు కేసీఆర్..!

(మొదటి పేజీ తరువాయి..)



మెడలువంచి తెలంగాణను మొలిపించిన మొగోడు.. మొనగాడు కేసీఆర్ అని బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫైరయ్యారు. జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యుల అభినందన సభ మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపై మరోసారి తీవ్రవిమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్రెడ్డి.. మూడేళ్లు టైంపాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ అబద్దాలు మాత్రం అనర్గళంగా వస్తయని కేటీఆర్ ఎద్దేవా చేశారు.కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ఫైరయ్యారు. నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్‌పార్టీ 60ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అలాంటి కాంగ్రెస్‌పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు.. మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలుచేస్తున్న రేవంత్ రెడ్డి ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్ పెడితేనే రేవంత్‌రెడ్డి ఆగమాగం అవుతున్నాడని, ఇక ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి చస్తాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళ పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, యూరియా కోసం రైతులు చలిలో క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎనకటి రోజులు తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, మళ్లీ అదే పరిస్థితులను తీసుకవస్తున్నారన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని, ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటువేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతీఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, నన్నపునేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

**– కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యం..: పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

కేసీఆర్‌ను సీఎం చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు సోషల్‌మీడియాలో ముందుండి కాంగ్రెస్ పార్టీ చేసే వ్యాఖ్యలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే కేసీఆర్ జన్మదినం సందర్భంగా మహిళలకు కుట్టుమిషన్లు అందచేస్తానని తెలియచేశారు. నూతనంగా బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచ్‌ల గ్రామాల అభివృద్ధికి ఐదులక్షలు కేటాయించాలని తెలిపారు.

## ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకం..

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

పొరపాటుల్లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, టీపీఓ సునీల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం





చెన్నారావుపేట,జనవరి 6,ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో నెలకొన్న విద్యుత్తు సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్తు డి ఈ తిరుపతి అన్నారు.మండలంలోని జోజిపేట నారాయణ తండాలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలపై పరిష్కారం కొరకు ప్రజా బాట అనే నినాదంతో గ్రామ సర్పంచ్ లావుడియా చందు అధ్యక్షతన మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యుత్ డిఈ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు కలిగిన అధికారులకు తెలుపాలన్నారు. విద్యుత్ తీగలకు కరెంట్ వైర్స్ తలగించి అలాంటి తెలియకుండానే ముట్టుకుంటే విద్యుత్ షాక్కు గురై ప్రమాదం ఉందని అలాగే హీటర్లు కరెంటు పోయిలు వాడుకునేవారు జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ ఈ సంపత్,సిబ్బంది కొమ్మాలు, వెంకన్న, మహేష్, దినేష్, భద్రయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు పండ్ల పంపిణీ



నల్లబెల్లి,జనవరి 6, ప్రభతవార్త

వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గోగుల రాణా ప్రతాపరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని రంగాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు మంగళవారం పెన్నులు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు స్థానికులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.నల్లబెల్లి మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గోగుల రాణా ప్రతాపరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులపైనే దృష్టి పెట్టాలి



చెన్నారావుపేట,జనవరి 6,ప్రభాతవార్త

పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువుల పైనే దృష్టి పెట్టాలని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రభాకర్ రావు అన్నారు.ప్రభుత్వం నుండి జారీ చేసిన లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించిన అభ్యసనకరదీపికలను విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని కలిగి ఉంటేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఏకాగ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ,బిక్షపతి, శ్రీనివాస్, కృష్ణమూర్తి ,సిహెచ్ హరి, బేగం, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాపడాల తయారీతో గాలి కాలుష్యం

చెన్నారావుపేట,జనవరి 6,ప్రభాతవార్త



చెన్నరావుపేట గ్రామం 1వ వార్డులో పాపడాల తయారీ వల్ల గాలి కాలుష్యం అవుతున్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని కొసవాడ వాసులు డిమాండ్ చేస్తున్నారు. కొనవాడలో కొంతకాలంగా పాపడాల తయారీ చేయడం వల్ల వాటి నుంచి వెలువడుతున్న పొగ కారణంగా గ్రామస్తులు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ పొగ ప్రభావంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు,దగ్గు, కళ్ల మంటలు వంటి సమస్యలు ఏర్పడు తున్నాయని స్థానికులు చెబుతున్నారు.చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చల విడిగా నిర్వహిస్తున్నారు.ఇలాంటి తయారు కేంద్రాలు గ్రామానికి దూరంగా ఉంచాలని గతంలో పలుమార్లు చెప్పిన ఎవరు స్పందించడం లేదన్నారు .ఇప్పటికైనా సంబంధిత గ్రామ గ్రామపంచాయతీ గాని ప్రభుత్వ యంత్రంగా గాని స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

## ఎన్.ఈ.పి. ఓరియంటేషన్ అండ్ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేది నుంచి 16వ తేదీల మధ్య ప్రతీరోజు సాయంత్రం 5గంటల నుంచి 8గంటల 15నిమిషాల మధ్య జూమ్ వేదిక గా"ఎన్.ఈ.పి. ఓరియంటేషన్ అండ్ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం" ను ఢిల్లీ యూనివర్సిటీ, అనుబంధ కళాశాల, ఎస్.జి.టి.బి కళా శాల కోర్‌టీంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసి విభాగ ఆచార్యులు డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ షాయేదా సంయక్తంగా, వివిధ అంశాలపై జాతీయ స్థాయి నిపుణులచే ఇండియన్ నాలెడ్జ్, స్కిల్ డెవలప్మెంట్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, అకాడమిక్ లీడర్షిప్, గవర్నెన్స్ అండ్ మనజ్మెంట్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ లాంటి అంశాలపై, విశ్వవిద్యాలయ బోధనా సిబ్బందికి నిర్వహిస్తునట్టు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అవిష్కరించినట్టు డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ షాయేదా ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చు అని తెలిపారు.

## కేయూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన వీసీ



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ 2026 డైరి, క్యాలెండర్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యు.జి.సి. కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్, ఇంచార్జ్ ఫైనాన్సు ఆఫీసర్‌లు డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్, డిప్యూటీ రిజిస్ట్రార్ అండ్ పబ్లికేషన్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎం.నరసింహరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల పాల్గొన్నారు.

## పీజీ కళాశాలలో పి.సి.ఓ.ఎస్ పై అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :

యూనివర్సిటీ పీజీ కళాశాలలో పి.సి.ఓ.ఎస్ పై అవగాహన సదస్సు కేయూ డీన్ - స్టూడెంట్ అఫైర్స్, సుబేదారి ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ యూనివర్సిటీ మహిళా పీజీ కాలేజ్ సంయుక్తంగా"పి.సి.ఓ.ఎస్ అవేర్నెస్ ప్రోగ్రాం" ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అపర్ణా దర్గా, ముఖ్య వక్తగా హాజరై, వయస్సు వచ్చిన బాలికలు తర్వాత ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో కలిగే ఇబ్బందులపై రెండు గంటల పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో ముఖ్యమని, జంక్ ఫుడ్‌ను తగ్గించడం, సరైన నిద్ర తీసుకోవడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా పి.సి.ఓ.ఎస్ సమస్యలను నియంత్రించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ అధ్యక్షత వహించగా, చీఫ్ గెస్ట్ గా ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదారి పి.జి.కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహ చారి, యూనివర్సిటీ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సౌజన్య, కేయూ యూత్ ఆఫీసర్ డాక్టర్ రాధిక హాజరయ్యారు. డాక్టర్ రమాదేవి, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ సరిత, రజితతో పాటు యూనివర్సిటీ మహిళా పీజీ కాలేజ్ విద్యార్థినులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## నేరాలు-దారుణాలు

## భవన నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



జనగామటౌన్, జనవరి 6 ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ బాలికల పాఠవాల భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలో కోర్టు సమీపంలో నిర్మాణంలో ఉన్న జడ్పీబాలికల పాఠశాల భవన నిర్మాణం పనులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, తరగతి గదుల ఏర్పాటు, భద్రతా ప్రమాణాలు, తాగునీరు–శానిటేషన్ సదుపాయాలు, విద్యుత్ వసతులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షించారు.మిగిలిన పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.బాలికలవిద్యకు అవసరమైన మౌలిక వసతులు అత్యంత ప్రాధాన్యత కలిగినవి. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించేలా భవనాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ, ఎంపీడీవో, ఎంఈఓ, ఏఈ (పంచాయతీ రాజ్) సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో.. రక్తసిక్తమైన రహదారులు

### - కారు ప్రమాదంలో ఒకరు మృతి

### - ద్విచక్ర వాహనదారులకు ఇరువురికి తీవ్రగాయాలు

బచ్చన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త :





నేషనల్ హైవే 365బి పునరుద్ధరణ జరిగినప్పటి నుండి రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయి. నేషనల్ హైవేపై అతి స్పీడుతో వాహనదారుల తప్పిదాలతో ఘోర రోడ్డుప్రమాదాలు జరిగి రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఒకరోజు వ్యవధిలోనే మండలంలోని నేషనల్ హైవేపై వేర్వేరు చోట్ల మూడు ప్రమాదాలు జరిగిన ఘటనలో ఒకరు మృతిచెందగా రెండు వేర్వేరు సంఘటనలో ఇద్దరికీ కాళ్లు విరిగి తీవ్రగాయాల పాలైన సంఘటన మండలములోని ఆలింపూర్‌తోపాటు మొండికుంట వద్ద చోటుచేసుకున్నాయి. జనగామ జిల్లా కొడకండ్ల మండలం చెందిన సమ్మడి మహేష్, అందె యాకయ్య ఇద్దరు స్నేహితులు తమ కుటుంబం సభ్యులతో కలిసి పలు తీర్థయాత్రలు ముగించుకొని సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం కొమురవెల్లి దేవస్థానం వెళ్లి దర్శనం చేసుకుని తిరిగివస్తున్న క్రమంలో ఆలింపూర్ గ్రామంవద్ద నేషనల్ హైవే 365బి పై కారు అదుపుతప్పి బోల్తాపడి సమ్మేడి మహేష్ అక్కడికక్కడే మృతిచెందగా కారులో ఉన్న వారికి తీవ్రంగా గాయపడ్డారు. ఇది ఇలా ఉండగా ఇదే నేషనల్ హైవే పై చిన్నరామచర్ల శివారు మొండికుంట ఆలేరు చెందిన రేవు ఉపేందర్ ను టిఎస్05ఎఫ్ ఎస్0189 కారు వచ్చి ఢీ కొనడంతో రేగు ఉపేందర్ కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మరో సంఘటనలో అదే మొండికుంట వద్ద బచ్చన్నపేట మండలం ఇటికాలపల్లి గ్రామానికి చెందిన సాలపురం సిద్ధులు ద్విచక్రవాహనం పై వస్తున్న క్రమంలో రెన్యూ సర్వీస్ సంబంధించిన వాహనం జనగామ సిరిసిల్ల బోలోరో వచ్చి ఢీకొనడంతో కాలువిరిగి తీవ్రమైన గాయాలు అయ్యాయి. సంఘటన స్థలాలకు ఎస్ఐ హమీద్ చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# కాంగ్రెస్ నాయకులు చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్**

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**

మీ నాయకులు అధికారముంటే మంథని, లేకుంటే హైదరాబా అమెరికా అని, మాజీ ఎంపీపీ తను నిజాయితీపరుడనని చెప్పుకోవడం కోసమే ప్రెస్ మీట్ పెట్టాడు కానీ కాటారం మండల ప్రజలకు ఎవరేంటో అన్ని తెలుసునని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆపదలో కష్టకాలంలో ఈనియోజకవర్గ ప్రజలకు పెద్దన్న పుట్ట మదన్న అని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో ఫోన్ సంభాషణల్లో జాగ్రత్త అని, తాము నమ్మిన వాడిని ఈసమాజంలో గొంతు కోసే రకంగా తయారైన కాంగ్రెస్ నాయకులు అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు తమ ఉనికి కోసం పాటుపడుతూ శ్రీధర్‌బాబు దగ్గర మెప్పు పొందడం కోసం మా నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్‌ని భధనం చేసే కార్యక్రమాలను ఏవైతే ఎత్తుకున్నారో అవన్నీ నిరాధారములని తెలిపారు. కాటారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణ కోల్పోతుందని తెలపడానికి నిదర్శనమే కాటారం మండల వ్యాప్తంగా, దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఎంపిక చేసి పెట్టిన అభ్యర్థుల ఓటమి అని, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో శ్రీధర్‌బాబు 21 మందిని నిలబెడితే 9 మంది మాత్రమే గెలవడమే, వారు ప్రజలలో ఎంత పలుచనాయ్యరో తెలుస్తుందని



అన్నారు. మీలక్ష ్యం డబ్బు పెట్టి గెలవడమే కానీ మా లక్ష ్యం సేవ చేస్తూ గెలవడమే అని అన్నారు. మాజీ ఎంపీపీ వాళ్ళ నాయకుని దగ్గర మెప్పు పొందడం కోసమే చౌకబారు ఆరోపణలు చేసినాడని, అలాగే దుద్దిల్ల అన్నదమ్ముల ఇద్దరికీ అధికారం ఉంటేనే ప్రజాసేవ గుర్తుకు వస్తుందని, కానీ అధికారం లేకపోతే ప్రజలను మర్చిపోయి హైదరాబాదులో, అమెరికాలో విలాసమైన జీవితం గడుపుతూ ప్రజలను గాలికి వదిలేస్తారని దుయ్యబట్టారు. మంథని నియోజకవర్గ ప్రజల కష్టనష్టాలలో ఆపదలో ఒక పెద్ద అన్నగా నిత్యం తోడుండేది మా నాయకుడు పుట్ట మదన్నే అని, ఫోన్లు చేసి మాట్లాడుతున్న ప్రతి ఒక్క వ్యక్తి సంభాషణను రికార్డ్ చేసి పదిమందిలో పెట్టి నేను స్వచ్ఛిలుడను, నేను మంచివాడిని అని గొప్పలు చెప్పుకోవడము, నీతి నిజాయితీని కోల్పోయి ఇంగిత జ్ఞానం, విజ్ఞతను మరిచి, మాట్లాడిన ప్రతి దాన్ని బయటపెట్టి మానసికంగా శారీరకంగా ఫోన్ మాట్లాడిన వ్యక్తినీ కృంగ తీయడమేనా? నీ రాజకీయ విజ్ఞ? అని తీవ్రస్థాయిలో దుమ్మెత్తి పోశారు. సంస్కారం తోటి ఆరోపణలు చేస్తే మేము భరించడానికి సిద్ధమే, కానీ కుశంస్కారం, తోటి నీరాజకీయ భవిష్యత్తు కోసం నిరాధార ఆరోపణ చేస్తే మాత్రం సహించం అని అన్నారు. మానాయకుడు నేర్పిన నీతి డబ్బుతో గెలవడం కాదని, ప్రజలకు సేవలందించిన కష్టాల్లో తోడుండి, ప్రజల మెప్పును పొంది గెలవటమే మా నాయకుడు మాకు నేర్పిన నీతి అని అన్నారు.మరి మీ నాయకుడు నేర్పిన నీతేంటో మొన్నటి ఎలక్షన్ లో కాంగ్రెస్ నాయకులు విచ్చలవిడిగా డబ్బులు వంచినా విధానమే దానికి నిదర్శనం. అయినా కానీ ప్రజలలో మీ నాయకుని మీ పార్టీ యొక్క ప్రాబల్యం తగ్గింది అనడానికి స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులు, మీ అభ్యర్థుల ఓటములే దానికి నిదర్శనం. చేతనైతే మీ సార్ను ఈనియోజకవర్గాన్ని సిరిసిల్ల లెక్కన సిద్దిపేట లెక్కన బంజర హిల్స్ లెక్కన అభివృద్ధి చేసి చూపెట్టమనండ అని అన్నారు. ఈనియోజకవర్గంలో సేవ చేయడం అంటే పుట్ట మధన్నా అని, పుట్ట మధు అన్న అంటేనే సేవ అని తెలిపారు. అదే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సేవ చేస్తున్నట్టు నటించే నాయకుడని, ప్రభుత్వంలో అధికారంలో ఉండి ప్రభుత్వ ఫలాలను పొందుతూ సేవ చేస్తున్న అని ఎవరైనా చెప్పగలరు, నిత్యం అధికారం ఉన్నా లేకున్నా సేవ చేసేవాడే ప్రజానాయకుడు అవుతాడని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండగొర్ల వెంకటస్వామి, గాలి సదవలి, మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మున్వర్, కామిడీ ప్రమోద్, గాజుల విక్రమ్, పంతకాని చిన్న సడవలి, సమ్మయ్య, పైడాకుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, పోలీసులకు మధ్య వారధిగా పత్రికలు..

**-నిజాయితీ గల జర్నలిజానికి 'వార్త' దినపత్రిక ప్రతీక**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్**

**-'వార్త' దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ సంకీర్త్**

**భూపాలపల్లి టౌన్, జనవరి 6, ప్రభాతవార్త**



నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో 'వార్త' దినపత్రిక క్యాలెండర్‌ను 'వార్త' దినపత్రిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో ఇంచార్జ్ గైని రమేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు, పోలీసు యంత్రాంగం చేపడుతున్న శాంతిభద్రతల చర్యలను ప్రజలకు వివరించడంలో 'వార్త' దినపత్రిక ముందుంటోందని ఆయన ప్రశంసించారు. విలువలతో కూడిన జర్నలిజం సమాజ హితానికి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ గైని రమేష్, స్టాఫ్ రిపోర్టర్ వనం విజయ్ కుమార్, భూపాలపల్లి ఆర్సీ ఇంచార్జ్ ఎలగొండ రాజేంద్ర ప్రసాద్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పాత రాజేష్, జిల్లా ఫోటో గ్రాఫర్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాటారం పాఠశాలలో భరోసా టీం అవగాహన

**-అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి..**

**-గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై విద్యార్థినీలకు అవగాహన కల్పించిన భరోసా బృందం**

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రం లోని జడ్పీహెచ్ ఎస్, ఎంపీఎ ఎస్ పాఠశాల ల్లో భరోసా టీం ఆధ్వర్యం లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా టీం సభ్యులు విద్యార్థినులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం, పోక్సో చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎవరు అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అవసరమైతే కౌన్సిలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగుల సర్టిఫికెట్ పొందే విధానం

**పలిమెల, జనవరి 6, ప్రభాతవార్త**

భుపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు జరుగుతున్న సదరం క్యాంపునకు స్లాట్ బుక్ చేసుకునే సందర్భంగా అవగాహన లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వికలాంగుల సర్టిఫికెట్ పొందాలనుకునే వారు యుడిఐడి (యూనిక్ డిసెబిలిటీ ఐడీ) పోర్టల్ ద్వారా లేదా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, ఫోటో, చిరునామా రుజువు, వైద్య నివేదికలు అవసరం. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ బోర్డు పరీక్ష నిర్వహిస్తారు.మెడికల్ బోర్డు వికలాంగత శాతం నిర్ధారించిన అనంతరం, అర్హులైన వారికి వికలాంగుల సర్టిఫికెట్‌తో పాటు యుడిఐడి కార్డు జారీ చేయబడుతుంది. సాధారణంగా 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ఉన్నవారికి ఈ సర్టిఫికెట్ మంజూరు చేస్తారు. వికలాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సర్టిఫికెట్ జారీ ప్రక్రియను సులభతరం చేసింది. ఈ సర్టిఫికెట్ ద్వారా వికలాంగులు పింఛన్, రవాణా రాయితీలు, విద్యా–ఉద్యోగ రిజర్వేషన్లు తదితర ప్రభుత్వ సౌకర్యాలు పొందవచ్చు.రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమల్లో ఉండటంతో వికలాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సులభంగా సర్టిఫికెట్ పొందే అవకాశం ఏర్పడిందని అధికారులు తెలిపారు.

## ఎస్పీ సంకీర్త్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం నేతలు

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిరిసెట్టి సంకీర్థ్‌ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గౌడ సంఘం నాయకులు పుష్పగుచం అందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మీ సేవా భావం, నాయకత్వంతో మా ప్రాంతం మరింత సురక్షి తంగా మారాలని ఆకాంక్షి స్తూ హృదయపూర్వక స్వాగతం ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక గౌడ సంఘం రాష్ట్రకార్యదర్శి, దామరకుంట మాజీ ఎంపీటీసీ మారగోని శంకర్ గౌడ్, ధన్వాడ మాజీ సర్పంచ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కల్లుగీత సంఘం అధ్యక్షులు కారెంగల తిరుపతి గౌడ్, అరిగెల వెంకటరాజం గౌడ్ పాల్గొన్నారు.

## కుమ్మక్కైన సిసిఐ అధికారులు..!

**-పత్తి మిల్లుల యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-కమీషన్‌ల కోసం తరుగు పేరిట రైతుల కడుపు కొడుతున్నారు**

**-అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి..**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**



కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో సిసిఐ అధికారులు యాజమాన్యాలు కుమ్మక్కై రైతుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కమీషన్ల కోసం దళారులతో సిండికేట్ అయి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కమిషన్ ఇవ్వకుంటే తేమ పేరుమీద ఇతరత్రా వాటి పేరు మీద తరుగు తీస్తున్నామని చెప్పకుండానే తరుగు తీస్తూ వచ్చే డబ్బుల్లో తగ్గించి ఇవ్వడం చేస్తున్నారని దీనిపై జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి నిరక్ష ్య వైఖరి కనబడుతున్నదని, ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి వారి పైన సమగ్ర విచారణ జరిపి రైతులకు అన్యాయం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలని ఆ వినతిపత్రంలో తెలిపినట్లు తెలియజేశారు. తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోకపోతే రైతులను కూడా కట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొట్టే సతీష్ నాయకులు అబ్రహాంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట పార్కు ఎక్కడ...? -మాజీ ఎమ్మెల్యే పెద్ది సమాధానం చెప్పాలి

నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త

ఆహ్లాదకరమైన కుమ్మరికుంట పార్కు నిర్మాణం చేపడతామన్న హామీ ఏమైందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమాధానం చెప్పాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. మంగళవారం కుమ్మరికుంట పార్కు స్థలాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోనీ కుమ్మరికుంట చెరువును దాదాపు రూ..3.50 కోట్లతో 14 ఎకరాల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన పచ్చని కుమ్మరికుంట పార్కును నిర్మాణం చేస్తామన్న హామీ నిధులు ఏమైన్నాయో నర్సంపేట ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ప్రశ్నించారు. 200 కోట్లతో నర్సంపేటను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని కలర్ ఫోటోల ద్వారా బ్రోచర్ రిలీజ్ చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టలేదో సమాధానం చెప్పాలన్నారు. అనేక హామీలతో పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదేళ్ల సివిల్ సప్లై శాఖ చైర్మన్ గా ఐదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న మీరు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వలేకపోయారు, దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇయ్యలేకపోయావు, ఇంటికి ఒక ఉద్యోగం ఎక్కడ ఎటుపోయింది, కేజీ టు పీజీ ఉచిత విద్యా ఎవ్వరికీ ఇచ్చావు ఎక్కడ ఇచ్చావు,ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో హామీలు, వాటిన్నిటిని కప్పిపుచ్చుకోవడానికి నేడు ప్రజా ప్రభుత్వంలో శాసనసభ్యులు దొంతి సారాధ్యంలో అభివృద్ధి చెందుతున్న నర్సంపేటను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే అభివృద్ధి చేస్తే లేదని అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని మా నాయకుడు దొంతి మాధవరెడ్డి పై రాజకీయ లబ్ధికోసం



విమర్శించడం తగదన్నారు. కమిషన్లు తీసుకుంటున్నారంటూ ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మేము సూటిగా సవాల్ విసురుతున్న మా నాయకుడు ఎక్కడైనా ఒక్క రూపాయి కమిషన్లు తీసుకున్నట్టు నిరూపిస్తే మేం దేనికైనా సిద్ధమని అన్నారు. కమిషన్ల పేరుతో దండాల పేర్లతో, భూ దండాల పేర్లతో, దండుకున్నది మీరు మీ నాయకత్వం అనే విషయాన్ని మరవద్దన్నారు, నేడు గౌరవ స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్న విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నాము 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదల ఆత్మగౌరవాన్ని పెంచాం, పదేండ్ల మీరు ఇవ్వని రేషన్ కార్డులు, మేము అధికారంలోకి రాగానే నూతన రేషన్ కార్డులను ఇచ్చి పేదలకు సన్నబియ్యం అందించి పేదల ఆకలి తీరుస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం, 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం, మహిళలకు తోడ్పాటుకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, వడ్డీలేని రుణాలు, ఇచ్చింది ఇస్తోంది మేము కాదా, ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, ఆరోగ్యశ్రీ వైద్యాన్ని10 లక్షలకు పెంపు, వంటి అనేక పథకాలను అమలు అందిస్తుంది మా ప్రభుత్వం కాదా నియోజకవర్గానికి 1000 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి అందులో 608 కోట్లకు నిధులు తీసుకొచ్చి సీఎం రేవంత్ రెడ్డిచే శంకుస్థాపనలు చేయించిన ఘనత మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికే దక్కుతుందన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, నేడు మున్సిపల్ శాఖ ద్వారా నర్సంపేటకు 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ఉత్తర్వులను తుసుకోచ్చింది మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాదా అడుగుతున్నామన్నారు. అంతే కాకుండా మా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పై ప్రతిపక్ష టీఆర్ఎస్ పార్టీ బడా నేతలు, చోటామోటా నేతలు ప్రెస్ మీట్ ల ద్వారా మాట్లాడుతూ వారి తాతగారైన పెండెం కట్టయ్య పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం తప్ప మీకు రాజకీయ ప్రస్తావనే లేదంటూ వారి వయస్సు గురించి మాట్లాడడం జరిగింది, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఏనాడు వారి తాతగారి పేరు చెప్పుకొని రాజకీయాలు చేయలేదు అనే మాటను వారికి గుర్తు చేయదలుచుకున్నాం, వారి తాత ఆశయాలతో మా నాయకుడు గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ దొంతి మాధవరెడ్డి గారి ఆశీస్సులతో 2014లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై, పట్టణ ప్రజలకు అనేక సేవలను అందించి 2018 జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వారి సతీమణిని పెండెం లక్ష్మీరామానంద్ ని కౌన్సిలర్ గా గెలిపించుకొని చేస్తున్న సేవలను గుర్తించిన మా నాయకుడు గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి వద్ద ఉన్న పీసీసీ పదవిని పెండెం రామానంద్ కి ఇవ్వడం జరిగిందన్నారు. రాజకీయానికి వయస్సుకు ఏం సంబంధం మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణ టిఆర్ఎస్ పార్టీ బడా నేతలు ఒకవైపు నిలిస్తే, పట్టణ ప్రజలు మాలాంటి సామాన్య కాంగ్రెస్ పార్టీ నాయకుల వైపు నిలిచి దాదాపు 5వేలకు పైగా మెజారిటీ పట్టణ ప్రజలు ఇచ్చారని గుర్తు చేశారు, రాజకీయాల్లో చిన్న పెద్ద వయస్సును చూసి వారికి రాజకీయాల్లో పదవులను కట్టబెట్టే నాయకుడు కాదు మా నాయకుడు నాలాంటి యువకులకు నియోజకవర్గస్థాయిలో పదవులను ఇచ్చి ఎంతోమంది యువకులను సర్పంచులుగా అవకాశాలను కల్పించి వారిని సర్పంచులుగా గెలిపించుకున్న గొప్ప నాయకుడు ప్రజా నాయకుడు మా గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అని వారి గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు, నియోజకవర్గ ప్రజలు మీకు పదేండ్లు అధికారాన్ని కట్టబెడితే పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా శిలాఫలకాలు వేసి అభివృద్ధి చేయకుండా పారిపోయిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మేం ప్రశ్నిస్తున్నాం నర్సంపేట పట్టణానికి మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నిస్తున్నాము.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు కొర్ర రాహుల్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య గణేష్, మండుల గణేష్, వంగ ప్రేమ్, చిగురు అరుణ్, సాయి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

---

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ఖానాపురం, జనవరి 6,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ సాయి ర మ ణ అన్నారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలో మంగళవారం నేషనల్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలని లేనియెడల ఏ చిన్న ప్రమాదం జరిగిన కూడా మిమ్ముల్ని నమ్ముకొని బ్రతుకుతున్న కుటుంబసభ్యులు రోడ్డున పడాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు.సీటు బెల్టులు ధరించాలని,పాదచారులు రోడ్డు దాటేటప్పుడు వాహనాలను గమనిస్తూ దాటాలని అన్నారు.ప్రతి ఒక్క వాహనానికి వాహన కాగితాలు ఉండేలా చూసుకోవాలని మైనర్లకు వాహనాలు ఇచ్చిన యెడల చర్యలు తీసుకోబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సిబ్బంది సుమన్, రమేష్, హోంగార్డ్ ఎర్రయ్య, రాజు పాల్గొన్నారు.

## సంతాప సభలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట,జనవరి 6,ప్రభాతవార్త



మండలంలోని బాబునగర్ గ్రామంలో మల్లం రమేష్ సంతాప సభలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.గ్రామ మాజీ సర్పంచ్ మల్లం స్వరూప భర్త ఇటీవలే అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు సంతాప సభలో పాల్గొన్న నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న,మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్,మాజీ జడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, పత్తి నాయక్, అధికార ప్రతినిధి కృష్ణ చైతన్య రెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో అధిక దిగుబడులు

-విత్తన శుద్ధి చేసే విత్తులే మేలైన పంటలు

-అరటిపై రైతులకు అవగాహన

-శాస్త్రీయ పద్ధతిలో అరటిసాగు

దుగ్గొండి,జనవరి 6,ప్రభాతవార్త





రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటరాజ్‌కుమార్ అన్నారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం అరటిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు శాస్త్రీయ పద్ధతిలో అరటి సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు.అరటిలో పోషక యాజమాన్యం ఎరువులు నీటి పద్ధతులను వివరించారు.అరటిలో మొదట 6నెలల పాటు ఇచ్చే పోషకాలు చాలా కీలకం అన్నారు.అరటి పంట కాలంలో ఒక మొక్కకి 200.50గ్రా రెండు వందల గ్రాముల ఎన్‌పికెని ఇచ్చే ఎరువులు వేసుకోవాలన్నారు.పిలకలు నాటిన మొదటి 35 రోజులలో బాస్వరం వేసుకోవాలన్నారు.30 నుండి 40 రోజుల వ్యవధిలో 4 దఫలలో నత్రజని పోటాష్ ఎరువులను వేసుకోవాలన్నారు.సూక్ష్మ పోషణఆల మిశ్రమం 5గ్రాములు ఒక లీటరు నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.అరటిలో వచ్చే చీడపీడలు తెగుళ్లని గుర్తి వివరించారు.అరటిలో డిప్పు వేసుకుంటే నీరు వృధా కాదన్నారు.శ్రమ తక్కువ అవుతుందన్నారు.ఆయిల్ ఫామ్ వేసే రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కన్నం ఆలీమా చిరంజీవి, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్‌రావు, శాస్త్రవేత్తలు రాజుకుమార్, విజయభాస్కర్, ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, రైతులు లడ్ యుగంధర్, సురేందర్, దుగ్గనాల వెంకటేశ్వర్లు, రక్కిరెడ్డి నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతితో స్పందించిన అధికారులు

చెన్నారావుపేట,జనవరి 6,ప్రభాతవార్త



అధ్వానంగా మారిన చిన్నపాటి రహదారులతో రైతులు ఇబ్బంది పడుతున్నందున ఓ వ్యక్తి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందివ్వడంతో సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు స్పందించి గ్రామానికి వచ్చిన సంఘటన మండలంలోని కోనపురం గ్రామంలో నెలకొంది. గ్రామ పరిధిలో వ్యవసాయ బావులు వద్దకు చెరువులు కుంటల వద్దకు వెళ్లాలంటే సరైన రహదారి మార్గం లేక రైతులు కూలీలు ప్రజలు నిత్యం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిత్యం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రామాను చెందిన యువరైతు దొంగల రాజకుమార్ జిల్లా కలెక్టర్కు సోమవారం వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. దీంతో పంచాయతీరాజ్ ఏఈ సృజన్ వర్క్ ఇన్స్పెక్టర్ రఘులు గ్రామానికి చేరుకొని పలు రహదారులను పరిశీలించారు. నేరుగా పంట పొలాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి ఇబ్బందులుగా ఉన్న మార్గాలను పరిశీలించారు. దీనిపై సంబంధిత సమాచారాన్ని కలెక్టర్కు చేరవేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.వినతిపత్రం ఇవ్వగానే అధికారులు రావడంతో స్థానిక రైతులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## తాసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త



మండలంలోని దస్తగిరి పల్లె గ్రామ సర్పంచ్ పులి రమేష్ మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముప్పుకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం తాసిల్దార్ సర్పంచ్ రమేష్కు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు గ్రామ పాలన పారదర్శకంగా జరిగేలా చూడాలని గ్రామాభివృద్ధికి సర్పంచులు సేవా నిరతితో పాటుపడాలన్నారు.

# జాతరపై ఆర్టీసీ డిఎం లతో మేడారంలో సమీక్ష సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతరపై వరంగల్ రీజియన్ లోని 9 డిపోల మేనేజర్లతో మంగళవారం వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనున్నది. ఈ మహా జాత రసమీపిస్తున్న తరుణంలో ఆర్టీసీ సిబ్బందికి దశా దిశా నిర్దేశించారు. ముఖ్యంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కీలక అంశాలపై దశా దిశా నిర్దేశించారు. మేడారం జాతరలో ప్రయాణికులు రద్దీ భారీగా ఉండే దృష్ట్యా రీజియన్ లోని 9 డిపోల ట్రాఫిక్ సిఐ ల తోటి మెకానిక్ ల తోటి ఎస్డిఐ ల తోటి, సేఫ్టీ వార్డెన్లు, డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ల తోటి వెల్ఫేర్ బోర్డు మెంబర్ల తోటి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారికి రీజినల్ మేనేజర్ పలు సూచనలు చేశారు. మేడారం బస్టాండ్ లో అవుట్ గోయింగ్, ఇన్కమింగ్, పార్కింగ్ ఏరియాస్, బస్సులు వచ్చే దారి, అలైటింగ్ పాయింట్ లలో బోర్డుల ఏర్పాటు తదితర అనేక అంశాలపై రీజనల్ మేనేజర్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఎస్డిఐలు, సేఫ్టీ వార్డెన్లకు కొన్ని సూచనలు ఇస్తూ కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. జాతరలో విధులకు నియమించబడే డ్రైవర్లు, కండక్టర్లు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించే విధంగా అసిస్టెంట్ మేనేజర్లు, కంట్రోలర్లు, ఎస్డిఐలు, సేఫ్టీ వార్డెన్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని ప్రయాణికుల్లో ఆర్టీసీ పై మంచి అవగాహన కల్పించాలని, మద్యం సేవించి విధులకు హాజరు అవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి అనుచిత ప్రవర్తనకు ఎవరు పాల్పడవద్దని అన్నారు. ట్రాఫిక్ జాములు ఏర్పడకుండా ఉండేందుకు జిల్లా ఆర్టిసి యంత్రాంగం ట్రాఫిక్ పోలీస్, ఇతర శాఖలతో సమర్థవంతంగా సమన్వయం కొనసాగించాలని అన్నారు. వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలపడం లేదా ఇతరత్రా ఏమి చేయవద్దని, ప్రమాదాలు జరగకుండా ఉండేవిధంగా డ్రైవింగ్ చేయాలని, ప్రమాదాలు లేదా ఇతర అసాధారణ సంఘటనలు జరిగిన వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జాతర విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్ ) పి. మహేష్, ఆర్టీసీ ఈ ఈ రవీంద్రనాథ్ సింగ్, పిఓ డి. సైదులు, ఏవో రవీందర్, వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్, హన్మకొండ బస్టాండ్ ఎటిఎం మల్లేశయ్య లతోపాటు రీజియన్ లోని తొమ్మిది డిపోల డిపో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఎం ఎఫ్ లు, మెకానిక్ ఇన్చార్జిలు, ఎస్డిఐలు, సేఫ్టీ వార్డెన్లు, డ్రైవింగ్ ఇన్స్పెక్టర్లు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# జోనల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

## రహదారుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశాలు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర రహదారుల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. మంగళవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ , ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డిఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి జోనల్ అధికారులతో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే కొత్తూరు మేడారం, కాల్వపల్లి మేడారం రహదారుల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు పార్కింగ్ స్థలాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని రహదారులకు ఇరువైపుల భక్తులకు తెలియజేసే విధంగా సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గోవిందరాజుల పూజారుల కోసం ఏర్పాటు చేస్తున్నా వెయిటింగ్ హాల్ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని, జంపన్న వాగు, గద్దెల వద్ద టీటీడీ కళ్యాణ మండపం, ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూడు ప్రాంతాలలో అంబులెన్స్ లు అందుబాటులో ఉండాలని, రద్దీ ప్రాంతాలలో భక్తులకు వాటర్ ట్యాంక్ ల ద్వారా త్రాగు నీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డీఎస్పీ రవీందర్, జోనల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

## విద్యార్థులకు అవగాహన కల్పించిన రవాణాశాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కలిగి ఉండాలని రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ తెలియజేశారు. ములుగు జిల్లా కేంద్రంలో గల బిట్స్ పాఠశాలలో రవాణాశాఖ అధికారులు పాఠశాల బస్సులను తనిఖీ చేయడం జరిగింది. రోడ్డు భద్రత పట్ల, ట్రాఫిక్ రూల్స్ పట్ల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 80 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్, వై. వినోద్ రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది బిట్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** పొర్పట్లులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం గద్దెల పరిసరాల్లో మీడియా పాయింట్ పరిశీలన

## ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



మీడియా పాయింట్ దృష్ట్యా మేడారం గద్దెల సమీపంలో ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ స్థల పరిశీలన చేశారు. సీఎం, మంత్రులు అమ్మవార్ల దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడే ఏర్పాట్లపై అధికారులు తో చర్చించారు. అవసరమైన సూచనలు ఇస్తూ, 1-2 రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఆర్డీఓ వెంకటేష్, డిపిఆర్ఓ రఫీక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రసన్నరాజ్ ను కలిసిన మండల నాయకులు

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,**

నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ కి నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలియజేసిన నల్గొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్ వీరితోపాటు ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యతాకుల సోమన్న, సోషల్ మీడియా ఇంచార్జి మండలం సతీష్ కుమార్, వరికుప్పల రమేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**
అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ,ఉపసర్పంచ్ కొండ తిరుపతిలు అన్నారు. లక్ష్మీ దేవి పేట గ్రామంలోని రాజేశ్వరరావు పల్లి అంగన్వాడీ కేంద్రంలో ఉపాధ్యాయురాలు కొండ మాధవి ఆధ్వర్యంలో పిల్లలకు సర్పంచ్, ఉపసర్పంచ్ ల చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీల కు పిల్లలకు పౌష్టికాహారం అందించి వారికి మనోవికాసానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అంగన్వాడీల పటిష్ట నిర్వహణ కోసం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని వారు తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్ మాధవి సర్పంచ్ ఉప సర్పంచ్ లకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోస్కుల వినయ్, మూడు లీలా ,గన్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## చైనా మాంజతో గాలిపటం

### ప్రమాదాలకు అవకాశాలు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** చైనా మాంజాతో గాలిపటం ఎగరేయడం వలన పిల్లలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రీన్ వారియర్ జేవీఎస్ చంద్రశేఖర్ అన్నారు. ములుగు జిల్లా అటవీశాఖ అధికారి ఆదేశానుసారం మంగళవారం పాలంపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో "చైనా మాంజా వాడిన చట్టరీత్యా నేరం" అని పోస్టర్లను ప్రధానోపాధ్యా యునికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ చైనా మాంజా ద్వారా పక్షులు మనుషులు శతగాత్రులు అవుతారని ఈ సంక్రాంతి పండుగను గాలిపటాలు ఎగురవేసేటప్పుడు చైనా మాంజ లేకుండా పండుగను పశు,పక్షులతో ఆనందంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, శ్రీనివాస్, ఏడుకొండలు, కళ్యాణి, జగదీష్, రవి, మరియు విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డులంటూ బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు

**చిట్యాల, జనవరి 6, ప్రభాతవార్త**
బాకీ కార్డులంటూ బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిట్యాల మున్సిపాల్టీలో అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం జరిగిన సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసిన మీరే ఈ రోజు డంపింగ్ యార్డు పై రాజకీయం చేయడం తగదన్నారు. మీ పరిపాలన నచ్చిక నే ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో ఓడించి ఇంట్లో కూర్చో బెట్టారని అన్నారు. ఈ సమావేశంలో కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, జిట్టా రవి తదితరులు ఉన్నారు.

## రాజుపేట అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

కర్రి నాగేంద్ర బాబు.



**మంగపేట జనవరి5, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని రాజుపేట లో అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ల మెగా వాలీబాల్ టోర్నమెంట్ ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క రాజుపేట గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్బంగా రాజుపేట అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ల మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నాం ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరు కనున్నారు మొదటి బహుమతి రూపాయలు 20,000, రెండవ బహుమతి 10,000, మూడవ బహుమతి 8,000, నాలుగవ బహుమతి 5,000 రూపాయలతో నిర్వహిస్తున్నాం 8 వ తారీకు సాయంత్రం లోపు అంబెడ్కర్ యూత్ మేనేజ్మెంట్ వారి నెంబర్ 8333968778, 7013413102, 9347980395 లకు ఫోన్ చేసి టీమ్ నమోదు చేసుకున్న వాళ్లే టోర్నమెంట్ ఆడి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాల్సింది గా కోరారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన జిల్లా విద్యాధికారి

**ప్రభాతవార్త ఏటూరునాగారం జనవరి 6:**



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి వసంత విశాల్ సాయి యాదవ్ ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలలో స్వర్ణ పతకం సాధించి, జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సిద్ధార్థ్ రెడ్డి గారు విశాల్ సాయిని శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీ కొయ్యడ మల్లయ్య , ప్రధానోపాధ్యాయులు శ్రీ సాంబశివరావు కరాటే కోచ్ శ్రీ ఎం.డి. హుస్సేన్ మరియు ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎండి. అబ్బు పాల్గొని విశాల్ సాయిని అభినందించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



పస ర సెక్షన్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఈ,లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మెన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ములుగు డివిజన్ పరిధిలో డీఈ మాట్లాడుతూ.. ప్రజలకు ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట కార్యక్రమం ను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా లో ఓల్టేజ్ సమస్య, లూస్ వైర్స్, విద్యుత్ సరఫరాకు అంతరాయం, బిల్లులు ఎక్కువ, తక్కువ ఉన్న సమస్యలు, ట్రాన్స్ ఫారంలో చెట్లు తొలగించుట, కరెంటు వైర్లపై ఉన్న చెట్లను తొలగించుట, తక్షణమే పరిష్కారం చేస్తామన్నారు

# ఏటూరునాగారం వార్త

## ఘనంగా నాగజ్యోతి జన్మదిన వేడుకలు

**మంగపేట జనవరి5, ప్రభాత వార్త.**



మంగపేట మండలంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం లోని మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో మంగపేట కస్తూరి బాయ్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసిన అధ్యక్షులు లక్ష్మి నారాయణ చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరం సంతోష్ ,మండల మహిళ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు, రావుల రమణ, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, యాగ్గడి అర్జున్,తుక్కని శ్రీనివాస్ , పార్టీ సీనియర్ నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, పబ్బోజు సత్యనారాయణ,చల్లగురుగుల తిరుపతి, పంజాల సత్యం, బుట్టో, అయూబ్,మూగల రమేష్,మహిళ నాయకులు, కాటూరి సుగుణ, జెట్టి లక్ష్మి, నాగలక్ష్మి,యూత్ నాయకులు, పిల్లలమర్రి వేణు, గౌని రమేష్,ముప్పారాపు సందీప్,దూలకొండ సాంబశివారావు,దేవా రాతిపెల్లి రాజు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ వారియర్స్ బీస సాంబయ్య, మునిగేలా నరేష్, అరవింద్ , తదితరులు పాల్గొన్నారు

## ఆశాలకు అవమానం

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లను నేలపై కూర్చోబెట్టి సమావేశం



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ఆశ వర్కర్ అంటే అంత చిన్న చూపా? అనేది స్పష్టంగా అర్థమవుతుంది. అందులోని వారిని నియమించుకున్న స్వంత వైద్యశాఖలోను వారి స్థాయిని తగ్గించి విస్మరించడం బాధాకరమైన విషయం. చిన్న పెద్ద కుల మతం తేడా లేకుండా నిత్యం ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ప్రజలకు ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ తగు జాగ్రత్తలు సూచనలు చేస్తూ రోగులకు మెరుగైన ఆరోగ్యం కోసం సేవ చేస్తుంటారు. అలాంటి వారికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సమావేశ హాలులో మంగళవారం ఆశ డే సందర్భంగా జరిగిన సమావేశంలో కింద కూర్చోబెట్టి అధికారులు అవమానపరిచారు. ప్రతినెల జరిగే ఆశా డే సందర్భంగా సమీక్ష సమావేశంలో డాక్టర్లు ఏఎన్ఎంలు నర్సులు స్థానిక వైద్యశాలలోని సిబ్బంది మొత్తం కుర్చీలలో కూర్చొని కొంతమంది ఆశ వర్కర్లను మాత్రం కింద కూర్చుండబెట్టి సమావేశం నిర్వహించారు. మండలం పరిధిలోని మొత్తం 40 మంది ఆశా వర్కర్లు ఉండగా 15 మంది ఏఎన్ఎంలు ఉన్నారు. అయితే సరియైన అవగాహన లోపంతోను లేదా సరిపడ కుర్చీలు లేకనో కానీ కొంతమంది ఆశ వర్కర్లను నేలపై కూర్చోబెట్టి సమావేశాలు నిర్వహించడం వల్ల వారి మనోభావాలను దెబ్బతియడం తోపాటు ఆత్మస్థైర్యాన్ని కోల్పోతారని ఆసుపత్రిలోని రోగులు అంటున్నారు. చాలీచాలని జీతాలతో పని భారం కూడా ఎక్కువవుతుందని అయినా ఇలాంటి అవమానాలు మాకు కొత్తేమీ కాదని పేరు చెప్పని ఒక ఆశా వర్కర్ ఆవేదన చెందారు.

# పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో దధీస్నానభిషేకం

**భీమదేవరపల్లి: జనవరి 6 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో 11 క్వింటాళ్ల పెరుగుతో మన్య సూక్త విశేష అభిషేక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో తోగుట్ట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు పాల్గొని అభిషేక క్రతువును ప్రారంభించారు. అభిషేక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై బారులు తీరారు. పెరుగుతో స్వామివారికి అభిషేకం చేసి మాధవనంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. భక్తుల జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి వారి ఆదేశంతో 11 క్వింటాళ్ల పెరుగుతో పంచముఖ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం చేయడం జరిగిందని ఆలయ వ్యవస్థాపకులు రమేష్ తెలిపారు. అభిషేకానికి చుట్టుపక్కల గ్రామాల నుండి



పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ముల్కనూర్ ఎస్సై రాజు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.




## అనిల్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్ పర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త.**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోలం అనిల్ రెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు మంగళవారం అనిల్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించాడు. మానసిక స్థైర్యాన్ని కోల్పోవద్దని, మనో ధైర్యాన్ని మించిన మందు లేదని అనిల్ రెడ్డికి ధైర్యాన్ని కల్పించాడు. కాంగ్రెస్ పార్టీ కి పనిచేసిన కార్యకర్తను వదులుకోనని, ఎలాంటి కష్టం వచ్చినా తమ వెంటే ఉంటానని భరోసా కల్పించాడు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గొర్రె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం. చరణ్ లు ఉన్నారు.

# ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

**రాయపర్తి ప్రభాత వార్త డిసెంబర్ 06**

ఈరోజు మైలారం సెక్షన్ వెంకటేశ్వర పల్లి ప్రజా బాట కార్యక్రమంలో సర్పంచ్ సారయ్య మరియు వార్డ్ మెంబర్లు ఈ యొక్క కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ టెక్నికల్ రాంబాబు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా వినియోగదారులుకు విద్యుత్ యొక్క భద్రత గురించి వివరిస్తూ వ్యవసాయ భాయి వద్ద ఐరన్ స్టార్టర్ బాక్సులు ఉండకుండా మరియు సర్వీస్ వైర్లకు నక్కులు లేకుండా ఉండేలా చూసుకోవాలని స్టార్టర్లు ఆన్ చేసే టైం లో ఏదైనా టెస్టర్ తో ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని వివరించినాడు ఈ కార్యక్రమంలో మరియు విద్యుత్ శ్శాఖ నటరాజ్ సబ్ ఇంజనీర్ ముజాఫర్ శ్రీను దయాకర్ సురేందర్ సందీప్ వెంకన్న పురుషోత్తం ఈ



కార్యక్రమంలో భాగంలో లైన్ కింద చెట్లు కొట్టడం లూస్ లైన్ లాగడం చేయడం జరిగినది గ్రామ ప్రజలు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి దారా కవిత

**భీమదేవరపల్లి: జనవరి 6 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల భద్రత ఏర్పాట్లను డిసిపి దార కవిత పరిశీలించారు. స్వామివారిని దర్శించుకొని క్యూలైన్లను పర్యవేక్షి ంచారు. ఈనెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని డిసిపి కవిత తెలిపారు. ఆలయం చుట్టూ ప్రాంతాన్ని నాలుగు భద్రత వలయాలుగా విభజించి సుమారు 690 మంది పోలీసులతో 24 గంటలు పటిష్టమైన బందోబస్తు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తున్నామని, అన్ని శాఖలతో కలిసి



సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. జాతర ప్రదేశాలను అణువణువు కనిపించే విధంగా నిఘా నేత్రాలను అమర్చుకున్నట్లు తెలిపారు. భక్తులు తమకు కేటాయించిన క్యూ లైన్ లలో స్వామి వారిని దర్శనం చేసుకుని సురక్షి తంగా వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు, ఎ ఎస్సై రాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీభత్సం కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దుండగులు

**భీమదేవరపల్లి జనవరి 6 (ప్రభాతవార్త)**



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైండింగ్ వైర్ ఎత్తుకెళ్లిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ గ్రామ శివారులో సోమవారం రాత్రి చేసుకుంది. విద్యుత్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులో ఉన్న పదహారు కె.వి రెండు ట్రాన్స్ఫార్మర్లు రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సుమారుగా కాపర్ వైర్ విలువ ఒక లక్ష రూపాయల వరకు ఉంటున్నట్లు విద్యుత్ అధికారులు అంచనా వేశారు. ఈ చోరీకి సంబంధించిన వివరాలను ఉన్నత అధికారులకు పంపించామని తెలిపారు. ఈ ఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో కొత్తకొండ సబ్ స్టేషన్ ఏ ఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ సుదర్శన్ , లైన్ ఇన్స్పెక్టర్ సంపత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి పై తప్పుడు ఆరోపణలు

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 06**

న్యాయం చేయాలని తహసీల్దార్ కు వినతి రాయపర్తి వుదయం ప్రతినిధి:, మా భూమిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ఘటన మంగళవారం జరిగింది. బాధితుడు పనస మధు కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శివరామపురం(ఆర్ అండ్ ఆర్ కాలనీ) లోని సర్వే నెంబర్ 177, 175, 195 లో అన్ని పత్రాలు సరిగా చూసుకొని డీ ఏ సర్వే చేయించుకుని 26.5 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కావాలని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నాలుగు సార్లు సర్వే చేపించమన్నారు. అందులో ప్రభుత్వ భూమిని కలుపుకున్నారని తమపై కావాలని బురదచల్లే ప్రయత్నాలు చెయ్యడం సరికాదన్నారు. ఈ భూమిలో కొంత మచ్చ ఉమారాణి కొనుగోలు చెయ్యగా ఆమె భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడం తో ఆయన పేరు లాగి బదనాం చేసే ప్రయత్నం చెయ్యడం సరికాదన్నారు.



ఎలాంటి సంబంధం లేని వారిని ఇందులోకి లాగడం విచారకరం అన్నారు. ఎ విధమైన అక్రమం జరగనప్పటికీ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. గతంలో నాలుగు సార్లు భూమిని కొలిపించిన తాము మరోసారి కొలిపించేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కావాలని ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగించడం సరికాదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్ కు విన్నవించుకున్నారు. ఏడీ సర్వే కు పంపించి సర్వే చేయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని తెలిపారు.

# కొడంగల్ లో ఏర్పాటయ్యే సైనిక్ పాఠశాల తోపాటు వరంగల్ సైనిక పాఠశాల కూడా ప్రారంభం కావాలి

**జనవరి 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కొడంగల్ లో ఏర్పాటయ్యే సైనిక పాఠశాల తో పాటు వరంగల్ కు మంజూరైన సైనిక పాఠశాలను వెంటనే ప్రారంభించాలి అని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు అన్నారు. సైనిక పాఠశాల అంటే భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇవి విద్యార్థులను జాతీయ రక్షణ అకాడమీ మరియు సాయుధ దళాలలో అధికారులుగా తీర్చిదిద్దడానికి నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం మరియు సైనిక శిక్షణ అందిస్తాయి. ఈ పాఠశాలలు సీబీఎస్ఈ తో అనుబంధంగా ఉంటాయి, ఇవి సాయుధ దళాలలోకి ప్రవేశించడానికి అవసరమైన సమగ్ర విద్య, శారీరక దారుఢ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికిగాను దేశంలోని ప్రతి రాష్ట్రంలో సైనిక పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నాయి. 2014లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కోరుకొండ సైనిక పాఠశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడినందున విభజన చట్టంలో బాగంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సైనిక పాఠశాల మంజూరు చేసి వరంగల్ జిల్లాకు కేటాయించడంతో



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సంతోషపడ్డారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కూడా హైదరాబాద్ రాజధాని నగరం తర్వాత చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మా ప్రభుత్వానికి ఎంతో ప్రాముఖ్యమైనది అని చెబుతూనే వరంగల్ జిల్లా పట్ల అవలంబించిన ఉదాసీన వైఖరిపట్ల, ఉమ్మడి జిల్లా ఎంపీలు, మంత్రులు, ఎంఎల్ ఏ లు రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నించే పరిస్థితులు లేకపోవడం వల్ల సైనిక పాఠశాల ఏర్పాటులో నిరక్ష ్యం జరిగినది. దీనితోపాటు విభజన చట్టంలో తెలంగాణకు మంజూరై వరంగల్ కు కేటాయించ బడిన సైనిక పాఠశాల ఏర్పాటు కూడా ముఖ్య మంత్రి చొరవ చూపాలని జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలని ఉమ్మడి జిల్లా ప్రజలు, మేధావులు కోరుతున్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని వరంగల్ అభివృద్ధికి పాటుపడతానంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ఆచరణలో చూపించవలసిన ఆవశ్యకత ఉంది అని అన్నారు. లేకుంటే బి ఆర్ ఎస్ ముఖ్యమంత్రి ప్రకటించి, ప్రవర్తించినట్లుగానే మంజూరు చేయించుకొని ప్రారంభించుకున్నారు. ఈ రెండింటితో పాటు ఇటీవల కొత్తగా కొన్ని కొత్త సైనిక్ పాఠశాలలు మంజూరు అయ్యాయి, వాటిలో ఒకటి (పూజ ఇంటర్నేషనల్ స్కూల్, కడప) త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్, బిజెపి నాయకులు వరంగల్ లో సైనిక పాఠశాల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.

# ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



**వరంగల్, ప్రభాతవార్త 6 జనవరి 2026 :**

జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకనూ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు (జనవరి 8) లోగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపీ నుండి హరిశంకర్, ఏఐఎంఐఎం సయ్యద్ ఫైజుల్లా, వైఎస్సార్ సిపి రజనీకాంత్, టిడిపి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.




# ప్రభుత్వం, కోర్టు ఆదేశాల ప్రకారం చైనీస్ మాంజా నిషేధించబడినది

## గీసుగొండ పోలీస్

**గీసుగొండ. ప్రభాతవార్త**



ప్రభుత్వం మరియు కోర్టు ఆదేశాల ప్రకారం చైనీస్ మాంజా (నైలాన్ కైట్ స్ట్రింగ్) ఖచ్చితంగా నిషేధించబడినందున, పౌరులు దీనిని ఉపయోగించవద్దు. చైనీస్ మాంజా బయోడిగ్రేడబుల్ కాని నైలాన్ మరియు గాజు పూతతో కూడిన పదార్థంతో తయారు చేయబడింది, ఇది చాలా ప్రమాదకరమైనది . ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పిల్లలు, పక్షులు మరియు జంతువులకు తీవ్రమైన గాయాలు , మరణాలకు కూడా దారితీస్తుంది. దీని వాడకం ద్వారా రోడ్డు ప్రమాదాలను పెంచుతుంది. విద్యుత్ లైన్లను కూడా దెబ్బతీస్తుంది, విద్యుత్తు అంతరాయం, అగ్ని ప్రమాదాలకు దారితీస్తుంది. చైనీస్ మాంజా తయారీ, అమ్మకం, నిల్వ, రవాణా , వాడకం శిక్షార్హమైన నేరం. చట్ట ప్రకారం జైలు శిక్షతో సహా ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది. పిల్లలు సురక్షితమైన కాటన్ కైట్ థ్రెడ్‌ను మాత్రమే ఉపయోగించగలరని తల్లిదండ్రులకు సూచన. ఎవరైనా చైనీస్ మాంజా చట్టవిరుద్ధమైన అమ్మకం లేదావాడకం చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయి అని గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపారు.

# చెత్త తరలింపు వాహనాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ సిటీ జనవరి 6 ప్రభాతవార్త**



చెత్త తరలింపు వాహనాలకు ప్రత్యామ్నాయ వాహన ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వాహన షెడ్ ను మేయర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ర్యాంపుకు మరమ్మత్తులు పూర్తిచేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. ర్యాంపు ప్రాంతంలో చెత్త ను తొలగించి శుభ్రపరచాలని తెలిపారు. చెత్త తరలింపు వాహనాలకు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు పూర్తి చేసేలా చూడాలని చెత్తను తరలించే బడా వాహనాలు జెసిబిలు షెడ్యూల్ ను ఎప్పటికపుడు అందజేయాలని అన్నారు. ఏదైనా వాహనము మరమ్మతుకు గురి అయినప్పుడు అట్టి వాహన స్థానంలో ప్రత్యామ్నాయ వాహన ఏర్పాటు ఉండేలా సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ సత్యనారాయణ ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మహేందర్, మాధవి లత, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, సారంగం, సంతోష్ కుమార్, సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్, గోల్కొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# మంచి నీటి కోసం నిరసన

## ఖాళీ బిందెల తో బల్దియా ముందు లక్ష్మీపురం కాలనీ వాసులు

## అధికారులు పట్టించుకోవడం లేదంటు ఆవేదన

## మంచి నీటి కోసం కమిషనర్ కు వినతి పత్రం

**వరంగల్ సిటి జనవరి6 ప్రభాతవార్త**



లక్ష్మీపురం లో త్రాగునీరు సమస్య తీర్చాలని గ్రేటర్ వరంగల్ ముందు ఖాళీ బిందెల తో మంగళవారం కాలనీ వాసులు నిరసన చేపట్టారు. గతం లో స్థానిక కార్పొరేటర్ కు, సంబంధిత అధికారుల కు లక్ష్మీపురం లో తలెత్తుతున్న త్రాగునీరు సమస్య పై విన్నవించుక్కన్న స్పందించడం లేదని కాలనీ మహిళలు వాపోయారు. పలుమార్లు బల్దియా లో ప్రజా సమస్యలపై జరుగుతున్న ప్రజావాణి లో ఫిర్యాదు చేశామన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు కావుస్తున్న స్థానిక కార్పొరేటర్ గాని, సంబంధిత మున్సిపల్ అధికారులు గాని పరిష్కారించలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక ఖాళీ బిందెలు చేత పట్టి బల్దియా కార్యాలయం చేరుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. 26డివిజన్ లోని 13 వ బ్లాకు లక్ష్మీపురం ప్రాంతానికి చెందిన వారికి గత కొంత కాలంగా వాటర్ రావడం లేదు దీనికి ప్రధాన కారణం చార్ బౌలి దగ్గర ఉన్న మీటర్ మెయిన్ కరెంట్ సప్లై లేక మాకు నీటి సరఫరా కావడం లేదని తెలిపారు. ఈ యొక్క సమస్య ను త్వరగా లక్ష్మీపురం కాలనీ వాసులకు త్రాగునీరు అందించడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు విన్నవించారు. అనంతరం కాలనీ వాసులు బల్దియా కార్యాలయం లో సంబంధిత అధికారుల కు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసనలో లక్ష్మీపురం కాలనీ వాసులు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కుర్తి హవేలీ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**గీసుగొండ ప్రభాతవార్త.**



ఎల్కుర్తి హవేలీ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థి- విద్యార్థినులకు గీసుగొండ సీఐ, వారి సిబ్బంది క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో పాఠశాల సందర్శించిన సందర్భంగా విద్యార్థులు క్రీడా సామాగ్రి అవసరాన్ని సీఐ దృష్టికి తీసుకు రాగా, వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందిస్తూ ఆట వస్తు వులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ విద్యార్థుల క్రీడా నైపుణ్యాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ విద్యార్థులు, గ్రామ ప్రజల తరఫున సీఐకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మచ్చాపూర్ హై స్కూల్ లో ఎం.ఈ.ఓ రవీందర్ ని సన్మానించిన ఆర్.యు.పి.పి. వరంగల్ జిల్లా శాఖ

**గీసుగొండ ప్రభాతవార్త:**



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా శాఖ, నూతనంగా గీసుగొండ మండల విద్యాధికారి బాధ్యతలు చేపట్టిన రవీందర్ గారిని మచ్చాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగాసన్మానించారు. అనంతరం రవీందర్ గారు ఆర్.యు.పి.పి. టి.జి. 2026 కాలమానిని ఆవిష్కరించసారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి. జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి నజీరుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు జక్కం దామోదర్, కోశాధికారి మంద రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ వినోద గార్లు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పాఠశాలల్లో క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది.

# గీసుగొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళాలు

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న పలువురు భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. కీర్తిశేషులు ఏనుగుల ఆయిల్ రెడ్డి-అహల్య కుటుంబ సభ్యులు, వాసిరెడ్డి రాజేష్ రెడ్డి-రక్షిత దంపతులు, అలాగే ఏనుగుల మోహన్ రెడ్డి-పద్మ దంపతులు ఆలయ అభివృద్ధి కోసం ఒక్కొక్కరు రూ.10,116 చొప్పున వీరాలం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, వైస్ చైర్మెన్ చాడ సంజీవరెడ్డి సభ్యులు రామ కుమారస్వామి దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా చేపడతామని తెలిపారు.

# నేల మన సంపద.. దాన్ని కాపాడుకోవడమే మన భవిష్యత్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని, నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. నేల ఆరోగ్య పరిరక్షణ, పంట దిగుబడుల పెంపు, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో చౌడారంలోని మోడల్‌స్కూల్ లో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఈసందర్భంగా నేల ఆరోగ్య పరిరక్షణపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని, నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించడంవల్ల నేలకాలుష్యం పెరిగి, నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకాలను మాత్రమే



వినియోగించవచ్చని, దీనివల్ల పంటదిగుబడులు పెరగడమే కాకుండా నేలకాలుష్యం కూడా తగ్గుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమపొలాల నుండి లేదా పరిసర రైతుల పొలాల నుండి నేల నమూనాలను సేకరించాలని, అలాగే ఈ అంశాన్ని తమ తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు వివరించిన నేల నమూనా సేకరణ విధానాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

**– విద్యార్థుల నమోదు.. డిజిటల్ శిక్షణ..:**

ఈ స్కూల్ సాయిల్‌హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా 50మంది విద్యార్థులను స్కూల్ సాయిల్ హెల్త్‌కార్డ్ లాగిన్‌లో నమోదు చేశారు. ఈ విద్యార్థులు తమ పొలాల నుండి లేదా సమీప పొలాల నుండి నేల నమూనాలను సేకరించనున్నారు. నేల నమూనా సేకరణలో పాటించాల్సిన డోస్ అండ్ డోంట్స్‌ను వివరంగా తెలియజేశారు. సేకరించిన నమూనాలను సాతీయాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులను నేల ఆరోగ్య అవగాహన దూతలుగా తీర్చిదిద్దుతూ, వారి ద్వారా రైతు కుటుంబాల్లో శాస్త్రీయ నేల నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోని, సహాయ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యమూర్తి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్లు వెంకటరమణ, తేజస్వి, మండల వ్యవసాయ అధికారి విజయ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధీర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, అనిల్ పాల్గొన్నారు.

---

## జనగామ వార్త



# కరాటేలో లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు సాధించిన చిన్నారి దోర్నాల శ్రీయాన్స్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా నుంచి క్రీడారంగంలో మరో గొప్ప ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కరాటేలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించిన చిన్నారి దోర్నాల శ్రీయాన్స్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. జనగామ పట్టణంలోని ప్రముఖ ఏవన్ కాంట్రాక్టర్ దోర్నాల శ్రీహరి–సువర్ణ (శ్రీయాన్స్ తాత–నానమ్మ), వారి కుమారుడు శశికాంత్–అనురాధ దంపతుల కుమారుడు చిన్నారి శ్రీయాన్స్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. శ్రీయాన్స్ అతిచిన్న వయసులోనే కఠినమైన కరాటే విన్యాసాల్లో రికార్డుస్థాయి ప్రదర్శన చేసి, అంతర్జాతీయ గుర్తింపు పొందడం ప్రశంసనీయం అని కలెక్టర్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఉంటే చిన్నారులు ఎంతటి విజయాలైనా సాధించగలరని ఈ ఘనతే నిదర్శనమని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతోపాటు మానసిక ధైర్యం కూడా పెరుగుతుందని పేర్కొన్న కలెక్టర్, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, గురువులు అభినందనలకు పాత్రులని అన్నారు. చిన్నారి మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం తనకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని, భవిష్యత్తులో దేశానికి పేరు తెచ్చేలా కృషి చేస్తానని వెల్లడించారు. జిల్లా మొత్తానికి గర్వకారణమైన ఈ విజయంపై క్రీడాభిమానులు, శ్రీయాన్స్ తాత–నానమ్మ దోర్నాల శ్రీహరి–సువర్ణ, తల్లిదండ్రులు శశికాంత్– అనురాధ, స్థానికులు హర్షంవ్యక్తం చేస్తు అభినందించారు.

# కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**బచ్చన్నపేట/నర్మెట, జనవరి 6 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య టిఆర్ఎస్ పార్టీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. బచ్చన్నపేటలోని చెందిన అల్వాలఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో ప్రధాన కార్యదర్శిగా గతకొంతకాలంగా బాధ్యతలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంగళవారం రాజీనామా చేసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని టిఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీ బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు రాపెల్లి చక్రపాణి ఎమ్మెల్యే ,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరగా పార్టీకండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో శివరాత్రి రాజనర్సయ్య, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి, గూడెముల ప్రభాకర్, రాపెల్లి జనార్ధన్, నల్ల సత్తి రెడ్డి, రాజు, బుసరాజు బాలయ్య రాజిరెడ్డి, బాల ఎల్లయ్య,చిన్న మల్లయ్య మానేపల్లి రమేష్, వెంకటేష్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**– నర్మెటకు చెందిన వార్డుసభ్యులు..:**

నర్మెట మండలానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గుర్రాలపద్మ దయాకర్‌రెడ్డి, కుకట్ల మమత, సంపత్, మేడుదుల రత్నమాల, రాజు తదితరులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి , కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, రెండు మండలాల కన్వీనర్ పెద్దిరాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.గౌస్, గ్రామశాఖ అధ్యక్షుడు నక్కల రవి, మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యుల పొన్నం బాలకృష్ణ, నాయకులు ఉన్నారు.

# రహదారి నిబంధనలు తప్పకుండా పాటించాలి

**బచ్చన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త :**

ప్రయాణీకులు, ప్రజలు రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని సీఐ అబ్బయ్య, ఎస్ఐ ఎస్కే హమీద్ సూచించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ వద్ద రహదారిపై రోడ్డుభద్రతపై ప్రయాణిక వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు, నడిపే ప్రతీఒక్కరూ హెల్మెట్ ధరించడమే కాకుండా రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలన్నారు. 18ఏళ్ళు నిండని పిల్లలు వాహనాలు నడిపితే తల్లి దండ్రులకు జైలు శిక్ష ఉంటుందని, నడిపిన వారికి ఇతర శిక్ష పడుతుందని. పిల్లలు వాహనాలకు దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు వాహనంపై బయటకు వెళ్లే ముందు పిల్లల స్వయంగా తండ్రికి హెల్మెట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. యువకులు మత్తుపార్థాలకు బానిస కాకుండా ఉండాలని, గుట్కా గంజాయి ఇలాంటి మత్తు పదార్థాలు వాడిన వారు బంగారు భవిష్యత్తు పాడవుతుందని, తల్లిదండ్రులు యువకుల అలవాట్ల పట్ల గమనించాలని సూచించారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ జెండా



**నర్మెట, జనవరి 6 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ జెండా ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా నిలుస్తుందని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. డిసిసి ఉపాధ్యక్షుడు కొమురవెల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమ్మాపురం సర్పంచి బోలగాని రేఖ బాపిరాజుతోపాటుగా వార్డు సభ్యులు పలువురు నాయకులు కాంగ్రెస్‌పార్టీ చేరగా కొమ్మూరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుంటి మల్లయ్య, ఆల్వాల్ అనిల్, పొలబోయిన నరేష్, కుంటి రమేష్, రాకేష్ రెడ్డి, ధర్మారెడ్డి, సానబోయిన ఆంజనేయులు, యార పరుశురాములు, నీలం యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై సమీక్ష

## – వార్డుల మార్పుకు ఫారం-8చే దరఖాస్తు

**జనగామటౌన్, జనవరి 6 ప్రభాతవార్త :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఓటరు నేరుగావచ్చి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయపార్టీ ప్రతినిధులతో ఓటర్ల జాబితా అభ్యంతరాలపై జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా వివిధ రాజకీయపార్టీలు ప్రతినిధులు పలుసందేహాలు, అభ్యంతరాలు కలెక్టర్‌దృష్టికి తీసుకొని వచ్చారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థి (ఓటరు) గతంలో ఒకవార్డ్‌లో ఓటరుగా నమోదుఅయి ఉండి, ప్రస్తుతం వేరేవార్డులో నివాసంఉంటే ఆ వార్డుకు ఓటు మార్చుకోవాలంటే ఫారం–8లో సంబందిత పత్రాలను జతపర్చి స్వయంగా దరఖాస్తుదారులు ఈనెల 7వ తేది (బుధవారం), ఉదయం10.30 గంటల నుండి సాయంత్రం 5గంటలలోపు జనగామ మున్సిపల్ కార్యాలయంలో సమర్పిస్తే, అట్టి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అలాగే మార్పులు, చేర్పులు, మృతిచెందిన వారి, రెండుచోట్ల ఓట్లు ఉన్నట్లయితే అట్టి వాటిపై అభ్యంతరాలు వ్యక్తంచేస్తే వాటిపై ప్రభుత్వ నిబందనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తుదిజాబితాను ఈనెల 10వ తేదిన ప్రకటిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఆర్‌డిఓలు వెంకన్న, గోపిరామ్, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వివిధపార్టీల రాజకీయ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ర్యాలీ



**జనగామటౌన్, జనవరి 6 ప్రభాతవార్త :**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్ప్రింగ్ వ్యాలీ స్కూల్ విద్యార్థులతో పట్టణంలో బస్టాండ్ నుండి నెహ్రూపార్క్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కూలు విద్యార్థులను తీసుకొని వచ్చే ప్రైవేటు వాహనాలు గురించి సంబంధించిన పత్రాలు, డ్రైవర్ సమాచారం గురించి స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర పూర్తి సమాచారం ఉండాలని, స్కూలు పిల్లల్ని తరలించే ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి రవాణా చేయకూడదని, ఒకవేళ అలా చేసిన యెడల నిర్వహించే తనిఖీలలో కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా అధికారి జీవీఎస్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ శ్వేత, కానిస్టేబుల్ సమద్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుసుంబాయి తండా సర్పంచ్‌ను సన్మానించిన కేటీఆర్

**రఘునాథపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయి తండా సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్‌ను మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి బీఆర్ఎస్‌పార్టీని బలోపేతం చేస్తారని అన్నారు.

# నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**-నర్సంపేటకు 59కోట్ల నిధులు మంజూరు**

**-సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి చిత్రపటాలకు పాలాభిషేకం**

**నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త**

నర్సంపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూపాయలు 59కోట్ల నిధులను మంజూరు చేయించిన సందర్భంగా మంగళవారం నర్సంపేట వరంగల్ రోడ్డు కూడలి వద్ద ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం పెండెం రామానంద్ మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నర్సంపేట అభివృద్ధి కొరకై 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిస్తూ మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులు తీసుకువచ్చిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి నర్సంపేట తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మేం అభివృద్ధి చేసినామ్మాము మేము నిధులు తీసుకొచ్చినామని



చెప్పుకుంటున్న విషయాన్ని నర్సంపేట పట్టణ ప్రజలు గమనిస్తున్నారని ఆలోచించాల్సిన అవసరం ఉందని ఎందుకంటే 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పుకునే మీరు 2018 నుండి మొన్నటి వరకు మీ పార్టీకి సంబంధించిన వాళ్లే నర్సంపేట మున్సిపాలిటీకి చైర్మన్ గా కొనసాగారు, మీరు కూడా ఐదేండ్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. మీ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉందన్నా విషయం మరిచిపోవద్దని 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పి దొంగ జీవోలను తెచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేసిన దుర్మార్గ వ్యక్తులు మీరు అని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మీ చేతగానితనంతో మీరు తెచ్చిన నిధులు అంటున్నారని, పడేండ్లలో మీరు చేస్తున్న అభివృద్ధికి ఎవరు అడ్డుపడ్డారని ప్రశ్నించారు. మీ డ్రామాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, చేసేది చెప్పే, చెప్పేదే చేసే నాయకుడు మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోదసాంబయ్య, గంధం నరేందర్, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశికృష్ణ, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ అయూబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు బయ్యారపు అఖిల్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడేపు రమ, గద్ద జ్యోతి, కొంకిస అరుణ, బాణాల ప్రసన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, నాడెం నాగేశ్వర్లు, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర వెంకటేశ్వర్లు, నాగెల్లి సారంగం, చింతల కార్తీక్ రెడ్డి, వేల్పుల కృష్ణ, గద్ద వెంకటేశ్వర్లు, గద్ద అఖిల్, దేశి సాయి పటేల్, మహమ్మద్ సల్మాన్, కాట అఖిల్, సాంబరాజు సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్

**నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త**



మద్ది మేడారం జాతర చైర్మన్ పబ్బు రాజేష్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వి.గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.రాబోయే మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను దిగ్వి జయంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందించాలని చైర్మన్ రాజేష్ కోరారు.అనంతరం జాతరకు సంబంధించిన శాంతి భద్రతల విషయాన్ని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు.జాతరకు వచ్చే భక్తులు పోలీస్ శాఖకు సహకరించి,సూచనలను పాటించాలని జాతరను విజయవంతం చేయాలని ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే బాలల ఎదుగుదల



**నల్లబెల్లి,జనవరి 6,ప్రభాతవార్త**

బాల్య దశ నుండి పౌష్టికాహారం తీసుకుంటేనే బాలబాలికల ఎదుగుదల సక్రమంగా ఉంటుందని మండలంలోని బజ్జు తండ సర్పంచ్ జాటోత్ రవి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.అనంతరం చిన్నారులకు దుస్తులు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత ఉపసర్పంచ్ తేజావత్ గణేష్ వార్డు సభ్యులు వెంకటరాజు లాలు బాలు,చిన్నారులు తల్లులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మహా మహనీయుడు బిఆర్ అంబేద్కర్

**నల్లబెలి, జనవరి 6, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచం గుర్తించిన బహుముఖ మేధావి మహా మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండలంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్నం యాకోబు రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో గత నెల 6 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన అంబేద్కర్ జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన పోటీల కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు మంగళవారం పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ విద్యావేర్లు ఎంత చేదుగా ఉంటాయో వాటి ఫలాలు అంత మధురంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేసినట్లయితే సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకునేందుకు సులభతరం అవుతుందన్నారు. బాల బాలికలు విద్య నేర్పిన



గురువులతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు అనంతరం విజేతలైన విద్యార్థులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి బహుమతి ప్రధానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికిరత్నం. పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కారం

**దుగ్గొండి,జనవరి 6,ప్రభాతవార్త**




గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారించే విధంగా చేస్తామని విద్యుత్ ఏఈ ప్రత్యూష అన్నారు.మండలంలోని చలపర్తి గ్రామంలో మంగళవారం ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు.విద్యుత్ చౌర్యానికి పాల్పడితు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి గృహానికి మీటర్ తప్పకుండా బిగించుకోవాలన్నారు.200యూనిట్లు దాటితే విద్యుత్ బిల్లులు చెల్లించాలన్నారు.అనంతరం గ్రామాల్లో తాజాలైన్‌లను బిగించారు.అవసరం ఉన్న చోట విద్యుత్ పోల్లును వేసే విధంగా చేస్తామన్నారు.గృహాలల్లో హిటర్లు,విద్యుత్ పోయిలు వాడవద్దన్నారు.అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో విద్యుత్ పోల్లను పరిశీలించారు.కాగా రైతులకు యూరియా కోసం 300టోకేల్లు పంపిణీ చేశారు.భూమి ఉన్న ప్రతి రైతుకు అందేవిధంగా చేస్తామని ఏఓ శ్యాం అన్నారు.రైతులు ఆందోళన చెందవద్దన్నారు.కాగా చలపర్తి జీడికల్ మామిడి తోటను ఒక సంవత్సరం వేలం పాటలో గొర్రె సంజీవకు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటగిరి భాస్కర్, విద్యుత్ లైన్ ఇస్పెక్టర్ అజీమ్‌పాషా, నాగరాజు, అజయ్, జిపిఓ ఉదయ్, ఎంపిఓ శ్రీధర్‌రాజ్, ఏఈఓ రాజేష్, పంచాయితీ కార్యదర్శి కావ్య, వార్డుమెంబర్లు ఉలేరావు, అనిత, సతీష్, సుందరగిరి, భిక్షపతి, దూలం తిరుమలేష్, ముస్కు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలి

**-కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**నర్సంపేట,జనవరి 6,ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలని వరంగల్ జిల్లా ఇంచార్జ కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న వరంగల్ జిల్లా ఇంచార్జ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్, కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , బాకం హరి శంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి పాల్గొని ఈ సన్నాహక సమావేశంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు నర్సంపేట నాయకులు బూత్ ప్రతిష్టను సంసిద్ధం కావాలని కోరారు. బిజెపి పార్టీ కార్యకర్తల పార్టీ బిజెపి



పార్టీకి కార్యకర్తల బలం అని అన్నారు.ఈ సారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నర్సంపేట మున్సిపాలిటీకి గత 11 సంవత్సరాలుగా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని,ఇటీవల మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాలకు అమృత్ పథకం కింద 32 కోట్ల రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వామే కేటాయించింది.నర్సంపేట పట్టణంలో మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ కి ఎన్ హెచ్ ఎం పథకం ద్వారా 68 కోట్ల రూపాయలను మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని,ఇంకా చాలా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కానీ సైడ్ డ్రైనేజీ పనులు కానీ,సెంట్రల్ లైటింగ్ గాని ఇంకా చెప్పుకుంటు పోతే చాలా పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ రాజ్,మల్యాల వినయ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి,పొదిల్లా రాంచందర్,శీలం సత్యనారాయణ,బాల్నే జగన్,మాజీ కౌన్సిలర్ వీరన్న, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు, బీజేవైఎం జిల్లా, నర్సంపేట పట్టణంలోని బూత్ అధ్యక్షులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బయో మందుల పేరుతో నకిలీ ఆర్గానిక్ మందుల విక్రయాలు

**విచ్చలవిడిగా బుచ్చి నాయక్ ఫెర్టి సైడ్స్ విక్రయాలు**

**నష్టాల బారిన పడి రైతన్నల విలవిల**

**చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు**

**అదే తరహాలో పొన్న స్వామి క్రిమిసంహారక మందుల విక్రయాలు**

**నకిలీలను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం**

**చిట్యాల, జనవరి 6 ప్రభాతవార్త :**



బయోమందుల పేరుతో ఆర్గానిక్ క్రిమిసంహారక మందులను విక్రయిస్తూ రైతన్నలను నిలువునా ముంచుతున్నారు. మాయమాటల్లో పడి విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసి రైతన్నలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఎ లాంటి లైసెన్సులు, సిస్తులు కట్టకుండా అధికారుల అండదండలతో మోసపూరిత ఫెర్టిసైడ్స్ మందులను వాడి పంటలను కోల్పోవడమే కాకుండా భూ సారాన్ని తగ్గించుకుంటున్న పొన్న స్వామి , బుచ్చి నాయక్ ఫెర్టి సైడ్స్ విక్రయాలు జిల్లావ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. ఇలాంటి అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా చరిత్రపూటల్లో ఉంది. ఆరుగాలం రైతన్నలు కష్టపడి ఉత్పత్తులను చేసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా తీవ్రంగా పంటలు నష్టపోయి, పంటలపై రైతన్నలు పెట్టిన పెట్టుబడులు రాక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక, పంటల్లో పెట్టిన పెట్టుబడులు రాక రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతన్నలు సాగుచేసిన పంటలను కాపాడుకునేందుకు అనేక వ్యయా ప్రయాసాలను అనుభవిస్తూ దేశానికి అన్నం పెట్టే ప్రయత్నాలను విరమించుకోకుండా విశ్వ ప్రయత్నాలు చేయడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో రైతన్నలు తాము సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు నమ్మవలసిన కంపెనీల క్రిమి సంహారక మందులను కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల సాగుపై రైతన్నలకు సరియైన అవగాహన కల్పించకపోవడం వల్ల మోసపూరిత ఫెర్టిలైజర్ కంపెనీల మాటలను నమ్మి మందులను కొనుగోలు చేయడం పరిపాటిగా మారుతోంది. బయో మందుల సాకుతో ఆర్గానిక్ మందులను పొన్న స్వామి, బుచ్చి నాయకు ల పేరా ప్రచారంలో ఉన్న నకిలీ క్రిమిసంహారక మందులను రైతన్నలు కొనుగోలు చేసి తమ పంటల ఉత్పత్తులను తీవ్రంగా నష్టపోతున్నారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. లైసెన్సులు కలిగిన ఫర్టిలైజర్స్ అండ్ ఫెర్టిసైడ్స్ షాపుల్లో క్రయవిక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీలు చేపట్టిన ప్రభుత్వం, అధికారులు నకిలీ ల దందాపై దృష్టి సారించకపోవడం అవకతవకలకు తావిస్తోందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నకిలీ ఫెర్టి సైట్స్ మందుల విక్రయాలను నియంత్రించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూలుతూ చోద్యం చూస్తున్నారని రైతన్నలు విమర్శలు గుప్పిస్తున్నారు. తాము సాగు చేసే పంటలపై అవగాహన కల్పించకపోవడం వల్ల విచ్చలవిడిగా ఫెర్టిసైడ్స్ మందులను కొనుగోలు చేసి పిచికారీ చేయడం జరుగుతుందని చెబుతున్నారు. సాగు చేసిన మిర్చి, మొక్కజొన్న, వరి పంటలను కాపాడుకునేందుకు చేసే ప్రయత్నంలో ఇలాంటి మందులను వాడాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తి పంటల అనంతరం యాసంగిలో మొక్కజొన్న, మరి, మిరప, ఇతర పంటలను రైతన్నలు సాగు చేస్తున్నారు. పంటలు నాటిన నుండి అనేక రకాల పురుగులు, తెగుళ్ల బారిన పడిన పంటలను రక్షి ంచుకునేందుకు ఫెరిటిసైడ్స్ మందులను మొలక దశ నుండి వాడాల్సిన పరిస్థితి నెలకొందని రైతన్నలు వాపోతున్నారు. అయితే ఇటీవల కాలంలో ఎ లాంటి లైసెన్సులు లేకుండా పొన్న స్వామి, బుచ్చి నాయక్ పేర్లతో బయో మందుల ముసుగులో ఆర్గానిక్ మందులు విక్రయిస్తూ తమను నిలువెల్లా ముంచుతున్నారని రైతన్నలు వాపోతున్నారు. ఇలాంటి మందులకు ఉదాహరణగా ట్రాంజెంటా లాంటి అనేక నకిలీ క్రిమిసంహారక మందులను ప్రచారంలోకి తీసుకువచ్చి రైతన్నలను తీవ్రంగా దెబ్బతిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నకిలీ క్రిమిసంహారక మందులను అరికట్టి రైతులను ఆదుకోవాలని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట

**భూపాలపల్లి టౌన్, జనవరి 06, ప్రభాతవార్త:**




మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో ఎస్.ఎస్ నెంబర్ 31/15 కేవిఏ డిటీఆర్ క్రింద లైన్ కు తగిలే చెట్టుకొమ్మలు కొట్టివేయడం జరిగింది మరియు లూస్ లైన్ ఉంటే సరిచేయటం జరిగింది. విద్యుత్ షాక్ కు గురికాకుండా ఉండడానికి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫర్మర్స్ ఫ్యూస్ బూర్న్ అయినపుడు ఫ్యూజ్లను వెంటనే వేయవద్దని వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియపర్చాలి.తెగివున్న లైన్ను తాకకూడదు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. రైతులు జాయింట్ ఉన్న సర్వీస్ వైర్స్ ను వెంటనే మార్చాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల్లు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ మూల శ్రావంతి గారు, విద్యుత్ శాఖ ఏ ఏ ఓ/ ఈఆర్ఓ భూపాలపల్లి, కె. సతీష్ బాబు, విద్యుత్ శాఖ భూపాలపల్లి రూరల్ సబ్ ఇంజనీర్ గుగులోత్ నాగేష్ ,సిబ్బంది అసిస్టెంట్ లైన్మెన్లు రవి , రాజేందర్ , మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట

**మొగుళ్లపల్లి, జనవరి 6, ప్రభాత వార్త:**

క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకే విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట పట్టారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. భూపాలపల్లి టెక్నికల్ డీఈ జగదీష్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ప్రజా బాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ ఏ గ్రామాల పరిధిలో విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారులు తమ దృష్టికి తీసుకురావాలని లూజ్ లైన్లు, ఓవర్ లోడ్ ట్రాన్స్ ఫార్మర్ లు తదితర సమస్యలు ఉంటే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ టెక్నికల్ డీఈ జగదీశ్వర్ కు ముల్కలపల్లిమొగుళ్లపల్లి గ్రామాల మధ్యన త్వరలో జరగబోయే శ్రీ సమ్మక్కసారలమ్మ జాతరలో ఓవర్ లోడ్ కు సంబంధించి అదనపు ట్రాన్స్ ఫార్మర్ బిగించాలని, మండల కేంద్రంలో త్వరలో ప్రారంభం కానున్న నూతన బస్టాండ్ వద్ద లూజ్ లైన్ లో కొత్త ఫోల్ ను వేసి లైన్ ను సరిచేయాలని, పంపుసెట్ల వద్ద ట్రాన్స్ ఫార్మర్ లోడ్ ను పెంచి 63 కేవీ ఏ ట్రాన్స్ఫార్మర్ ను బిగించి సరిచేయాలని డీఈ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన డిఈ జగదీశ్వర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ సంజయ్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్, లైన్ మెన్ అనిల్, ఏఎల్ఎంలు మహిపాల్ రెడ్డి, సంపత్ రావు ఆన్ మ్యాండ్ వర్కర్స్ వేముల కిరణ్, యుగంధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు



## దశాబ్దాల కాలం ..నెరవేరనున్న కల

**స్మశాన వాటిక దారి కి మోక్షం**

**పనులను ప్రారంభించిన గుత్తేదారు**

**చిట్యాల, జనవరి 6 ప్రభాతవార్త:**



చిట్యాల గ్రామపంచాయతీ ప్రజల దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న కాల నెరవేర నింది. ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రోడ్డు నిర్మాణం కోసం రూ 70 లక్షల నిధులను కేటాయించి, డిసెంబర్ 20న పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో గ్రామపంచాయతీ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్య ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీర్చారని ఆర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులకు స్థానిక మాజీ ఎంపీటీసీ కట్టుకూరి పద్మ నరేందర్ మంగళవారం పనులకు శ్రీకారం చుట్టారు. దశాబ్దాల కాలంగా ఈ రోడ్డు వర్షాకాలంలో బురదమయమై తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. వివిధ కారణాలతో మృత్యువాత పడిన శవాలకు అంతిమయాత్ర నిర్వహించేందుకు మృతుల కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు గురికావాల్సి వచ్చింది. ప్రభుత్వాలపై శాపనార్థాలు పెడుతూ అంతిమ సంస్కారాలకు అష్ట కష్టాలు భరించారు. గ్రామస్తుల ద్వారా సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే గంగ సత్యనారాయణరావు సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పనులను ప్రారంభించడంపై గ్రామస్తులు, రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

**భూపాలపల్లి టౌన్, జనవరి 06, ప్రభాత వార్త :**



హైదరాబాద్ నుండి కాటారం కు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వృద్ధురాలు తన రెండు బ్యాగులు మర్చిపోయి మార్గ మధ్యలో దిగింది.. ఆ బ్యాగులను గుర్తించిన ఆర్టీసీ సిబ్బంది ఆ మహిళ సంబంధికులకు తెలియజేసి ఆర్టిసి డిపో ఆవరణలో కానిస్టేబుల్ రజనీకాంత్ వృద్ధురాలికి రెండు బ్యాగులు అందజేశారు.. ఆ బ్యాగులో ఆమెకు సంబంధించిన 25 గ్రాముల బంగారం, వెండి పట్టగొలుసులు, 6000 రూపాయలు నగదు వున్న బ్యాగులను అందజేశారు.. వృద్ధురాలు ఆర్టీసీ సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

## పద్మశాలి జిల్లా స్థాయి సమావేశం, నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి టౌన్, జనవరి 06, ప్రభాతవార్త:**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పద్మశాలి కులస్తుల జిల్లా స్థాయి సమావేశాన్ని ఈనెల 8వ తేదీ న ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా పద్మశాలి అధ్యక్షులు గోనె భాస్కర్ తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ అధ్యక్షులు మురళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై సంఘ భవిష్యత్ కార్యాచరణ పై మార్గదర్శన చేయనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం జిల్లాలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడంతోపాటు పద్మశాలి సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నికలు కూడా జరగనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పద్మశాలి మండల అధ్యక్షులు కార్యదర్శులు పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు భాగవతం బిక్షపతి, పాసిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కుమారస్వామి, సతీష్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సంఘం తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్, జనవరి 6, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కమ్మసంఘం తెలంగాణ క్యాలెండర్‌ను సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రావూరి మాధవరావు, కార్యదర్శి నామ సైదులు, కొండపల్లి రామచందర్‌రావు, ట్రెజరర్ వంకాయలపాటి లెనిన్‌బాబు, సభ్యులు మంగళవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ జిల్లా కన్వీనర్ కొండపల్లి రామచందర్‌రావు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోనసీమ తిరుమల వాడపెల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యునిగా నియామకం కావడంతో టిడిపి పార్టీ నాయకులు వంకాయల పాటి రామారావు, లెనిన్‌బాబులతో పాటు నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రామచందర్‌రావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నాటి నుండి నేటి ప్రజలకు పార్టీని అంటిపెట్టుకొని ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు తెలుగుప్రజలు గర్వపడేలా కమ్మ సంఘానికే కాకుండా అన్నివర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి తెలుగు ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేశారని కొనియాడారు. ఎన్.టి.ఆర్ స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమ్మసామాజిక వర్గానికి చెందిన డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రాయల వెంకటేశ్వరరావు గెలుపొందడంతో అతన్ని కమ్మ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిరుగుపాటి ఉపేందర్, ప్రభాకర్, నర్సింహరావు, నామ వెంకటేశ్వర్లు, రాజేష్, రాయల వెంకటేశ్వర్లు, గోపి, ఆలర్ల వెంకటేశ్వర్లు, ముండ్ల బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విదులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో పోలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్‌ఓలతో మ్యాపింగ్‌ను పక్కాగా జరిపించాలన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. కొత్తగా విలీనమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, పవన్‌కుమార్, శ్రీనివాస్, బిఆర్‌ఎస్ నుండి మార్నేని వెంకన్న, కాంగ్రెస్ నుండి సురేష్‌నాయుడు, ఆయా పార్టీల నుండి అజయ్, శ్యామ్, రాజమౌళి, వెంకటేశ్వర్లు, ఫరీద్, అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**మహబూబాబాద్ టౌన్, జనవరి 6, ప్రభాతవార్త:**



బాల్య వివాహ రహిత భారత దేశం ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై మంగళవారం స్థానిక గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన దుష్పరిణామాలు, బాల్య వివాహాల నిషేద చట్టం-2006 ప్రకారం అమ్మాయికి 18ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్ల లోపు వారికి వివాహం చేయడం నేరమని వివరించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసేనత 1098నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం బాలకార్మికుల నిర్మూలన, నిషేద చట్టం ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఇతర న్యాయపరమైన సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు పిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, వార్డెన్ పద్మ పాల్గొన్నారు.

## బత్తుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 6, ప్రభాతవార్త:**

బత్తుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అద్యక్షుడు బత్తుల కృష్ణ మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు ఆడపిల్లలు తప్పెట్ల తరుణి, వల్లపు కళ్యాణి, ఎర్రబెల్లి సరితలకు రూ.10వేల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి 14వ వార్డును బత్తుల ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకున్నామని వార్డులో ప్రతి కుటుంబంలో ఆడపిల్ల జన్మిస్తే రూ.10వేలు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వార్డులో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నామని, వార్డులోని పలు సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ మేరకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు కౌన్సిలర్‌గా పోటీలో ఉండనున్నట్లు బత్తుల కృష్ణ ప్రకటించారు. గెలిచిన వెంటనే మరిన్ని అభివృద్ధి కార్యక మాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కిరణ్, శ్రీనివాస్, లక్ష్మి, జ్యోతిం ాణి, జ్యోతి, సుగుణ, కళ్యాణిసుధీర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల పక్షపాతి ఎమ్మెల్యే మురళినాయక్

**మహబూబాబాద్‌టౌన్, జనవరి 6, ప్రభాతవార్త:**



అసెంబ్లీ సాక్షిగా ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను గుర్తుచేసిన ఎమ్మెల్యే మురళినాయక్ ఉద్యమకారుల పక్షపాతి అని ఉద్యమకారుడు శంతన్ రామరాజు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఉద్యమకారుల పక్షానా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మానుకోటలో ఎందరో ఉద్యమకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే పెర్కొనడం సంతోషకరం అన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న రెండొందల యాబై గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలన్నా ఎమ్మెల్యే వాఖ్యలను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులను గుర్తించడానికి అత్యున్నత స్థాయి కమిటీ వెయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహబూబాబాద్ ఎమ్మెల్యేగా అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం అహర్నిశలు కృసిచేస్తున్న ఎమ్మెల్యే మురళినాయక్ పేదల పక్షపాతి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, గంగాదరి బాలరాజు, కరాటే ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**-తహశీల్దారు నాగరాజు**

**బయ్యారం, జనవరి 6, ప్రభాతవార్త:**



మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని బయ్యారం తహశీల్దారు నాగరాజు హెచ్చరిం చారు. మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలోని పాఖాలవాగును మంగళవారం పరిశీలించారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినా అక్రమంగా ఇసుక తరలించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే తమకు ఎవరైనా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆర్.ఐలు ఉపేందర్, సందీప్, రెవెన్యూ సిబ్బంది, జీపిఓ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల సహకారంతో సైబర్ నేరాల నియంత్రణ

**-జిల్లా ఎస్పి శబరీష్**

**మహబూబాబాద్ క్రైమ్, జనవరి 6, ప్రభాతవార్త:**

బ్యాంకుల సహకారంతో సైబర్ నేరాలను నియంత్రించవచ్చని జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం బ్యాంకు మేనేజర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫేక్ కాల్స్, లింక్స్, క్యూఆర్ కోడ్‌లు, తక్షణ రుణాల పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబందించి సైబర్ ప్రొఫైల్ తయారి, పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా, బ్యాంకులు, పోలీస్ శాఖల మధ్య సమన్వయంతో సమాచారం పంచుకోవడం వంటి అంశాలపై చర్చించారు. అనుమానాస్పద లావాదేవీలు గుర్తించిన వెంటనే అట్టి ఖాతాలను ఫ్రీజ్ చేసి పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు 1930హెల్ప్‌లైన్ నెంబర్‌కు పిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పి అడ్మిన్ గండ్రాతి మోహన్, టౌన్ డీఎస్పి తిరుపతిరావు, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ నరేందర్, రూరల్ సిఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### పకీర తండ సర్పంచ్ కైలా

నర్సింహులపేట జనవరి6 ప్రభాతవార్త

గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే నా లక్ష ్యం



అని పకీరతండా సర్పంచ్ కైలా అన్నారు. మంగళవారం మండలంలోని పకీర తండా గ్రామపంచాయతీ శివారులో రోడ్డు పక్కన ఉన్న ఉల్లకంచపోదలను తొలగించి అనంతరం ఆమె మాట్లాడుతూ పాలకవర్గం ప్రజల సహకారంతో పకీరతండ గ్రామపంచాయతీ ఆదర్శంగా తీర్చిదిద్దానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిషన్ నాయక్ వార్డు నెంబర్లు కవిత ఉదయ్ రవి రాజేష్ పద్మ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజులకొత్తపల్లిలో విద్యుత్ ప్రజా బాట

నెల్లికుదురు,జనవరి6,ప్రభాతవా

మ్తండలంలోని మునిగలవీడు సెక్షన్ లోని రాజులకొత్తపల్లి గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించినట్లు మునిగలవీడు సెక్షన్ విద్యుత్ ఏఇ



భార్గవి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వినియోదారులు ఏమన్నా సమస్యలు ఉంటే సంబంధిత లైన్ మెన్ కు , ఏ.ఈకి కానీ తెలియచేయాలని,డిపార్ట్మెంట్ నుంచి అన్ని సహాయ సహకారాలు అందు తాయని తెలిపారు. ఎలక్ట్రికల్ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఎందుకు జరుగుతున్నాయి అనేదాన్ని సవినయంగా వివరించి అవి జరగకుండా ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వినియోగదాలకు క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు. వినియోగదారులు గ్రామంలో ఉన్న బకాయి లు వెంటనే చెల్లించాలని, వ్యవసాయదారులు వారి బకాయిలను చెల్లించి సంస్థకి సహ కరించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య

నరసింహుల పేట జనవరి 6 ప్రభాతవార్త

గత ఎన్నికల మేనిఫెస్టో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేనిపక్షంలో హామీలు అమలుపరచడం కోసం ఉద్యమిస్తానని ఆయన అన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత : ఎంపివో పద్మ

నెల్లికుదురు,జనవరి 6,ప్రభాతవా

బాల్య విహాలను అరికట్టడం సమాజంలోని మన అందరి బాధ్యతని స్థానిక ఎం పి ఓ పద్మ,సర్పంచ్ మదరి ప్రశాంత్ అన్నారు. మంగళ వారంమండలంలోని శ్రీరామగిరి గ్రామంలో షేర్ ఎన్జీవో జస్ట్ రైట్ ఫర్




చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై బాలా కార్మికులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ చిత్తారి సోమన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో నెల్లికుదురు మండలం ఎంపిఓ పద్మ గ్రామ సర్పంచ్ మదరి ప్రశాంత్ బాల్య వివాహాల నిర్మూలన బాల కార్మికుల నిర్మూలన జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్జీవో పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు.....మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని భారత్ దేశాని బాల కార్మికులు లేని భారత్ దేశాని నిర్మిద్దాంని బాల కార్మికులను పనిలో పెట్టుకున్న చట్టరీత్యా నేరమని ఎక్కడ అయినా తమ హక్కులకు గురినచో చైల్డ్ హెల్ప్ నెంబర్ 1098 100 ఫోన్ చేయాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు గ్రామస్తులు పాల్గొన్నారు

## శీలం రాజిరెడ్డికి సాహిత్య పురస్కారం హర్షం

### వ్యక్తం చేసిన కవులు, కళాకారులు

ఇనుగుర్తి, జనవరి 6, ప్రభాత వార్త:

ఆంధ్రసారస్వత పరిషత్ ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో జనవరి 3, 4, 5 తేదీలలో 3వ తెలుగు ప్రపంచ మహ సభలు జరగగా అందులో బాగంగా జరిగిన కవి సమ్మేళనంలో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామ నివాసి, కవి రచయిత శీలం రాజిరెడ్డి ఈ కవి సమ్మేళనంలో పాల్గొనగా.. ఆడపిల్ల జీవితం, ఒడిదొడుకుల గురించి తాను రాసి, చెప్పిన కవితకు ఉత్తమ సాహిత్య పురస్కారం అందజేశారని రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసి, మెమొంటో అందజేశారు. రాజిరెడ్డి అవార్డు పొందడం పట్ల ఇనుగుర్తి గ్రామస్తులు, తన స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వేదికలలో తాను ఉన్నత కవితా ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షి ంచారు.



# తొర్రూరు వార్త

## జీ రాంజీ నూతన చట్టంతో నిరుపేదలకు నష్టం

### ఉపాధి హామీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

### సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ఇనుగుర్తి, జనవరి 6, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో జీరాంజీ పథకాన్ని తీసుకురావడం వల్ల పేదలకు నష్టం వాటిల్లుతుందని మంగళవారం నాడు సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉప సర్పంచ్ సత్తురి యాదగిరిలకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జి రాంజీ స్కీం



ని రద్దుచేసి, గతంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని గ్రామపంచాయతీ తీర్మాణ కాపీని కేంద్ర ప్రభుత్వానికి పంపించాలన్నారు. 2005లో వామపక్ష కూటమిలో భాగంగా అప్పటి యూపీఏ ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందన్నారు. ఆనాటి నుండి గత సంవత్సరం వరకు గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించి భరోసా కల్పించిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసే విధంగా జి రామ్ జి పేరుతో స్కీంను చేర్చి రాష్ట్రాలపై భారాలు మోపే విధంగా చేసిందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని, కూలీలకు రోజువారిగా 600 రూపాయల కూలి ఇవ్వాలని, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికులకు పేదలకు నష్టం కలిగించే విధంగా కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందని తక్షణమే జీరాంజీ స్కీంను రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ,కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో ఉపాధిహామీకి రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, పట్ట

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడ నవంబర్ 06 ప్రభాతవార్త :

లింగ నిర్ధారణ చేసిన కేవలం అడదూడలు పుట్టే వీర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం మైలారం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించారు.శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నది, దీనిని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారుమరియు పోషక విలువలు పెంచే పశుగ్రాసాలు, మినరల్ మిక్సర్ ను తమ పశువులకు పెట్టాలని సూచించారు ఈ శిబిరంలో 74పశువులు రాగా 31ఎదుకు రాని 35 దూడలకు నట్టల నివారణ మందులు,8 చుడి నిర్ధారణ 5 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండీ. జహంగీర్ గోపాలమిత్రులు, చినూరి, వెంకటేశ్వర్లు, సతీష్, బి, శివ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



## భాదిత కుటుంబానికి విశ్వ బ్రాహ్మణ సంఘం ఆర్థిక భరోసా

ఇనుగుర్తి, జనవరి 6, ప్రభాతవార్త:

మండలంలోని అయ్యగారిపెల్లికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుడు పత్తిపాక మల్లయ్య ఇటీవల మరణించడంతో అతనికి సంఘం తరపున ఆర్థిక సహాయం గా 6 వేల రూపాయలను సంఘ బాధ్యులు అందేజసి, మృతుడి కుటంబ సభ్యులను కలిసి వారికి పరామర్శ తెలియజేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు ఉమేష్. హరీష్, శ్రీనివాస్ చారి, రాజు, ఉప్పలయ్య, సదయ్య, కృష్ణమూర్తి, జనగాం రాజు, విశ్వ, బిక్షపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన దొడ్డ సురేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన



ఆర్థికసహాయం చెక్కును సర్పంచ్ భూక్య మంగీలాల్ మంగళవారం అందజేసారు. ఇటీవల సురేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సిఎంఆర్ఎఫ్‌కు ధరఖాస్తు చేసుకోగా రూ.60వేలు మంజూరయ్యాయి. సదరు చెక్కును ఆయనకు మంగళవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తౌటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, వార్డు సభ్యుడు శ్రీను, పార్టీ నాయకులు దేవేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాకాంతం పాల్గొన్నారు.

## విధులకు వెళుతూ...అనంతలోకాలకు

### గుండెపోటుతో విద్యుత్ ఉద్యోగి మృతి

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

విధి నిర్వహణకు వెళుతూ మార్గమధ్యంలో గుండెపోటుకు గురై విద్యుత్ ఉద్యోగి మృతిచెందిన సంఘటన మంగళవారం గూడూరులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. నర్సంపేట ప్రాంతానికి చెందిన రౌతు మహేందర్



(50) విద్యుత్‌శాఖలో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తాను విధులు నిర్వహించే మహబూబాబాద్ పట్టణానికి రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం కూడా తన ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో గూడూరు దాటిన తర్వాత రేగడితండా సమీపంలో విపరీతంగా ఛాతినొప్పి రావడంతో ఆసుపత్రిలో చూపించుకోవడానికి తిరుగుముఖం పట్టాడు. అక్కడే ఇద్దరు యువకులు లిఫ్ట్ అడగడంతో వారి సాయంతోనే గూడూరు సిహెచ్‌సికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు గుర్తించారు. విశయం తెలిసిన కుటుంబ సభ్యులు, డిపార్ట్‌మెంట్ సహ ఉద్యోగులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. మహేందర్ మృతి వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి సిహెచ్‌సికి చేరుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. అనంతరం మృతదేహాన్ని నర్సంపేటకు తరలించారు.

## విద్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలి

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని, ఇందుకు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్‌గౌడ్ అన్నారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మట్టెవాడ గ్రామంలో చేపట్టిన శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరం ద్వారా విద్యార్థులు తమ సేవలను గ్రామానికి అందించి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అందిస్తాయన్నారు. నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందుతాయన్నారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రేగ సుజాత మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరం తమ గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని, శిబిరం విజయవంతం కావడానికి తమ వంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరుశురాములు, ఎహెచ్ఎస్ హెచ్ఎం సారంగపాణి, కళాశాల అధ్యాపకులు శ్రీధరసింగ్, రమేష్, సతీష్, రవికుమార్, చిట్టిబాబు, సుధీర్ పాల్గొన్నారు.



## బాలికల ఆశ్రమపాఠశాలలో స్వయంపాలన

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులుగా మారిన విద్యార్థినులు తరగతి గదుల్లో పాఠ్యాంశాలు భోధించారు. ప్రత్యేక వస్త్రధారణతో ఉపాధ్యాయులుగా తమ వంతు పాత్రను పోషించి కనువిందు చేసారు. ఈ వేడుకలో ప్రతిభ ప్రదర్శించిన బాలికలు ఉపాధ్యాయుల ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఎస్ హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## ఈ బోర్డు ఇలాగే ఉంటుందా?!

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద ఉండాల్సిన పాఠశాల నేమ్ బోర్డును పట్టించుకోకుండా వదిలేసిన తీరు మండలంలోని మచ్చర్ల జడ్‌పి ఉన్నత



పాఠశాలలో నెలకొని ఉంది. మచ్చర్ల గ్రామంలో ఒకే ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ నిర్వహణ జరుగుతుంది. గతంలో ప్రధాన రహదారి వైపు ఉన్న ప్రవేశ ద్వారం ద్వారానే హైస్కూల్‌కు వెళ్లే క్రమంలో బోర్డును అక్కడ ఏర్పాటు చేసారు. ఆ తర్వాత ఉత్తరం వైపు ఉన్న భవన సముదాయంలో హైస్కూల్ తరగతుల నిర్వహణ జరుగుతుండగా ఆ పక్క ఉన్న గేటు నుండే ప్రవేశం ఏర్పాటు చేసారు. అయితే ప్రధాన రహదారిపై ఉన్న గేటు వద్ద కిందికి ఒరిగి నిరుపయోగంగా ఉన్న బోర్డును మరోపక్క ఏర్పాటు చేసిన ప్రవేశ ద్వారం వద్దకు తరలించి ఏర్పాటు చేయకుండా దానిని అక్కడే వదిలేసి ఉంచారు. ఇప్పటికైనా బోర్డును అక్కడి నుండి తీసి హైస్కూల్ ప్రవేశ ద్వారం వద్ద అమర్చాలని కోరుతున్నారు.




## రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు......

**కేసముద్రం 6 జనవరి ప్రభాతవార్త.......**

.రాష్ట్ర రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా రోడ్డు రవాణా అధికారి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు. అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయకూడదని సేఫ్టీ డ్రైవింగ్ చేసేటటువంటి విధానాన్ని వివరించడం జరిగింది. ఈ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశాల మీద క్విజ్ కాంపిటీషన్



ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది. బహుమతి పొందిన విజేతలో భూక్య శ్రీరామ్.ఎండి అలీషా. వైష్ణవి.బోడ రాజేష్.. వినయ్ గనేష్. తదితరులు బహుమతులు గెలుచుకున్నారు

## కేంద్ర మంత్రి ని కలిసిన బీజేపీ శ్రేణులు...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండల శ్రేణులు మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.గ్రామాల్లో మోలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బీజేపీ నాయకులు పిస్క క్రిష్ణకిషోర్ లు కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు తో కలిసి మంత్రి కి వినతి పత్రం ఇచ్చారు.తమ ఆశ్రమం లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిం చాలని శ్రీరామచంద్ర ఆశ్రమం కాలనీ, అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి అశోక్, సభ్యులు శ్రీరాములు,ఆశ్రమం మేనేజర్ మాచర్ల అంజయ్య లు మంత్రి ని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్య

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడ జనవరి 06 ప్రభాతవార్త :**

పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్షీ     ్మనారాయణ, నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు నిరంతరం కృషి చేస్తోందని, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు ,డిఏలు, పిఆర్సి ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమ బాట పడతామని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి లక్ష     ్యంగా సంఘం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఇదే కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహించిన గుమ్మడి లలిత, కుంజ అరుణ ,పి దివ్య ను మండల విద్యాధికారి, సంఘ బాధ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇర్ప చంద్రయ్య, సువర్ణపాక కృష్ణ, తో పాటు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులసం శ్రీలత, రాష్ట్ర బాధ్యులు డి అంజయ్య ,పి దివ్య, ఈ బాబురావ, రామయ్య, సంపత్ రావు, రామస్వామి, మండల సంఘ బాధ్యులు వాసం పాపయ్య , జాడి ప్రభాకర్, గుమ్మడి లలిత, నరసయ్య, రామ్ చందర్, రమణయ్య, శంకరయ్య, సమయ్య, అశోక్, సారంగపాణి, నాగయ్య అనసూయ, అరుణ, సరిత, జమున, హిమబిందు, లక్ష ్మయ్య, దేవేందర్, నామాల మోహన్, వీరస్వామి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ఉపాధ్యాయులు, పిఆర్టియు సభ్యులు పాల్గొన్నారు.



# పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామటౌన్, జనవరి 6 ప్రభాతవార్త :** వివిధరకాల రోగాలతో ఇబ్బందిపడుతూ వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైనవైద్యం అందించి, వారిమన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, ఆసుపత్రిలోని ల్యాబ్‌లను, సిటి స్కానింగ్ గదిని, ప్రత్యేక వైకల్య గుర్తింపు, కార్డు (యుడీఐడీ) కేంద్రం, ప్రత్యేక సామర్థ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్, జనరల్ వార్డును కలియ తిరిగారు. అలాగే ఆసుపత్రిలో పైఅంతస్తులో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా రోగులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికిఅందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారికి అందచేస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. ఎన్నిరోజుల నుండి వైద్యం పొందుతున్నారు, క్రమంతప్పకుండా సమయానికి భోజనం పెడుతున్నారా, భోజనం రుచికరంగా ఉన్నదా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు చేశారా అని ఆరా



తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు పూర్తిస్థాయి కోలుకునే వరకు నిరంతర పర్యవేక్షణ చేసి సమగ్రమైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్య అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే హాస్పటల్‌లో సరిపడ మందులు నిల్వఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు.

**- సిటీస్కాన్ చేయించుకున్న కలెక్టర్..:** జలుబు, ముక్కు దిబ్బడ సమస్యతో బాధపడుతున్నందున ఈఎన్‌టీ వైద్యుల సూచన మేరకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జిల్లా ఆస్పత్రిలో స్వయంగా ప్యారానాసల్ సైనసెస్‌కు సీటీ స్కాన్ చేయించుకున్నారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని, జిల్లాలోని సాధారణ ప్రజలు జనగామ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని నిపుణులైన వైద్య సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో డియంహ డా.వి.రాజలింగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.మల్లిఖార్జున రావు, ఆర్ఎంఓ డా. లక్ష్మీనారాయణ, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో యూరియ కొరత లేదు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో మంగళవారం ఐడి ఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాల్లో, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువుల అందుబాటును నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రద్దీ నియంత్రణకు అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఒకేసారి కాకుండా విడతల వారీగా యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధమవుతున్న వట్టెవాగు చింతలగట్టు

**మహాజాతరకు ఏర్పాట్లు ప్రారంభం**

**జాతర కమిటి, పూజారుల కమిటీలే కీలకం**

**జనారణ్యంగా మారనున్న మచ్చర్ల అడవులు**

**ఈనెల 28 నుండి వనదేవతల పండుగ**



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో మరో మేడారం జాతరగా పేరుగాంచిన వట్టెవాగు చింతలగట్టు జాతర మరోమారు మహాజాతరకు వేదిక కానుంది. ప్రతి రెండేళ్లకొకమారు మేడారంలో జరిగే మహాజాతరకు అనుగుణంగా ఇక్కడ కూడా వనదేవతల జాతరను పెద్దెత్తున జరిపేందుకు జాతర కమిటీ, పూజారుల కమిటీలు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టాయి. ప్రభుత్వ సహాయ సహకారాలు, పెద్దల అండదండలు లేకున్నా కమిటీలే కీలకంగా మారి ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు జాతరను విజయవంతం చేస్తున్నారు. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని వట్టెవాగు ఒడ్డున పరిసర గ్రామాల ఆదివాసీల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర రెండు దశాబ్దాలుగా క్రమంగా భారీ జాతరగా ఎదుగుతూ వచ్చింది. రెండేళ్లకొకసారి జరిగే మహాజాతర, యేటేటా జరిగే మినీ జాతరకు భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తే స్థాయికి చేరుకుంది. పచ్చని ప్రకృతి నీడలో ప్రధాన రహదారిపై ఉన్న అడవుల్లో జరిగే ఈ జాతర భక్తులను ఆకర్షిస్తూ ప్రత్యేకతను సంతరించుకుంది. ఇక్కడ భారీ వెదురు లంక పొదల నీడన ఉన్న గద్దెల ప్రాంగణంలో వనదేవతలు భక్తులకు దర్శనమిస్తారు. అనేక ప్రాంతాల నుండి వాహనాల్లోనే కాకుండా కాలినడకన కూడా భక్తులు ఇక్కడికి రావడం విశేషం. అయితే అటవీశాఖ అభ్యంతరాల నేపథ్యంలో ఈ జాతర ప్రాంగణం



ప్రభుత్వ పరంగా మౌలిక వసతుల కల్పన పట్ల వెనకబడి ఉంది. ఈ ఆంక్షలను అధిగమించి కూడా కొందరి సహాయసహకారాలతో జాతర కమిటీలు కొన్ని ఏర్పాట్లు చేసుకోగలిగాయి. ప్రధానంగా నీరు, నీడ సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా భక్తులకు నీరు అందుబాటులో ఉండే విధంగా ట్యాంకుల నిర్మాణం కూడా చేపట్టారు. సోలార్ లైట్ల వెలుతురు పొందగలిగారు. తాజాగా ఓ పోలీసు అధికారి సహకారంతో గద్దెల ప్రాంగణానికి వెళ్లే ప్రవేశ ద్వారం వద్ద షెడ్డుతో పాటు జాతర ప్రాంగణంలో ఒక వాటర్ ట్యాంకు నిర్మించారు. మహజాతర ప్రారంభానికి ఇంకా కొన్ని రోజుల సమయం ఉన్నప్పటికీ భక్తుల తాకిడి మాత్రం ఇప్పటి నుండే క్రమంగా పెరిగే అవకాశం ఉంది. ఈ మార్గంలో మేడారం జాతరకు వెళ్లే భక్తులు, వెళ్లి తిరిగివస్తున్న భక్తులు ఇక్కడ ఆగి గద్దెలను దర్శించుకొని వెళుతుంటారు.

**జాతర జరిగేది ఇలా.....:** ప్రతి రెండు సంవత్సరాలకొకసారి మాఘ శుద్ధ దశమి మొదలు పౌర్ణమి వరకు మేడారం వేదికగా సమ్మక్క, సారాలమ్మ దేవతల మహాజాతర జరిగే విశయం మనకు తెలిసిందే. ఈ జాతరకు అనుబంధంగా పలు జిల్లాల్లో అవే రోజుల్లో మినీ జాతరలు నిర్వహించే విశయం కూడా తెలిసిందే. దీనిలో భాగంగా మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతరను కూడా నిర్వహిస్తారు. ఈమేకు ఈ సంవత్సరం ఈనెల 28 నుండి 31 వరకు మహాజాతర నిర్వహణకు మేడారం పూజారుల కమిటీ నిర్ణయించిన క్రమంలో వట్టెవాగు జాతర నిర్వహణకు కూడా



జాతర కమిటీ, పూజారుల కమిటీలు సిద్ధమయ్యాయి. ఆ దిశగా ప్రాంగణంలో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. జాతరలో భాగంగా ఈనెల 14న మండ మెలుగుడు వేడుక నిర్వహించనున్నారు. ఆ తర్వాత 21న గుడి శుద్ధి జరిపి 28 నుండి జాతర ప్రారంభించనున్నారు. తొలిరోజు మట్టెవాడ నుండి సారాలమ్మ తల్లిని, వనాన్ని గద్దెకు చేరుస్తారు. అదేరోజు గోపాలపురం నుండి నాగులమ్మ, జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, మచ్చర్ల శివారు కొమురంభీంనగర్ నుండి గోవిందరాజులు, గొరిమిళ్ల నుండి జంపన్న దేవతలను గద్దెలకు తరలిస్తారు. ఆ తెల్లవారి 29న జాతరకు తూర్పుదిశన ఉన్న సూర్యుని గుట్ట నుండి కుంకుమ భరిణ రూపంలో సమ్మక్కతల్లిని గద్దెకు తరలిస్తారు. వనదేవతలందరూ గద్దెలపై కొలువుదీరిన తర్వాత ఈనెల 30న తల్లుల దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. సర్వదర్శనం తర్వాత తెల్లవారి 31న తల్లులు తిరిగి వన ప్రవేశం చేస్తారు. ఇలా వట్టెవాగు జాతర నాలుగు రోజుల పాటు భక్తులకు కనువిందు చేయనుంది. జాతర సమయంలో ఈ ప్రాంతం జనారణ్యంగా మారనుంది. కాగా జాతర నిర్వహణ వివరాలను జాతర, పూజారుల కమిటీల అధ్యక్షులు కారం లక్ష్మయ్య, దారం సిద్దు వెల్లడించారు.

**వడివడిగా ఏర్పాట్లు....:** వట్టెవాగు చింతలగట్టు మహాజాతర మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానుండగా జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటి, పూజారుల కమిటీలు ఏర్పాట్లుకు తెరలేపారు. వారం రోజుల క్రితం నుండి పనులకు శ్రీకారం చుట్టిన కమిటీలు ప్రాంగణాన్ని శుభ్రం చేసి చదును చేసారు. గత సంవత్సరం జాతర తర్వాత పక్కన పెట్టిన హుండీలను మళ్లీ బయటకు తీసి సిద్ధం చేస్తున్నారు. తల్లుల దర్శనార్థం వచ్చే భక్తులను వరస క్రమంలో గద్దెల వద్దకు పంపించేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళ వెలుతురు కోసం ప్రాంగణంలో కొన్ని సోలార్ దీపాలు అందుబాటులో ఉన్నప్పటికీ జాతర నిర్వహణ రోజుల్లో మరింత వెలుతురు కోసం జనరేటర్లు ఏర్పాటు చేయనున్నారు. జాతర సమయంలో సాంప్రదాయ పూజా కార్యక్రమాల నిమిత్తం పూజారులను, వడ్డెలను సిద్ధం చేస్తున్నారు. ప్రముఖులను జాతరకు ఆహ్వానించేందుకు ఈసారి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలను ముద్రించారు. ఈ సందర్భంగా కమిటీల ప్రతినిధులు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఎప్పటిలాగానే ఈసారి కూడా తామే స్వయంగా ఆర్థిక వనరులు సమకూర్చుకొని జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహబూబాబాద్‌కు చెందిన ఎస్ఐ జితేందర్ గద్దెల ప్రవేశ ద్వారం వద్ద షెడ్డు, ప్రాంగణంలో వాటర్‌ట్యాంకు నిర్మాణానికి సాయమందించారని తెలిపారు. ప్రభుత్వ పరంగా జాతర నిర్వహణకు తమకెలాంటి సహాయ సహకారాలు అందడంలేదన్నారు. తామే ఖర్చులు భరిస్తూ కూడా జాతర నిర్వహిస్తున్నామని, ఈనెల 28 నుండి జరిగే మహాజాతరకు భక్తులు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ పరంగా సాయమందించాలని విజ్ఞప్తి చేసారు. వారి వెంట తాటి సుధాకర్, వాసం రమేష్, కొర్స గోవర్ధన్, ఈసం సహదేవులు, వాసం భద్రయ్య, దారం సాంబరాజు, నసవ వీరస్వామి, పూనెం జనార్ధన్, పొడుగు వీరభద్రం, కొట్టెం వజ్జయ్య ఉన్నారు.

